మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.manananationalistvoice.com epaper.manananationalistvoice.com
ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 158 | 06 బుధవారం, మే 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ట, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు

# దేశాభివృద్ధికి కీలక నిర్ణయాలు

- రూ. 1,52,702 కోట్ల నిధుల మంజూరు
- చెరుకు రైతుల కోసం లక్ష కోట్లు కేటాయింపు
- మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ' కింద రూ. 5,659 కోట్లు
- సెమీకండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు
- ఉన్నత న్యాయస్థానంలో మరో నలుగురు జడ్జిల పెంపు
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ,మే5 నేషనలిస్ట్ వాయిస్**

దేశాభివృద్ధిని పరుగులు పెట్టించే దిశగా కేంద్ర క్యాబినెట్ ఇవాళ సంచలన నిర్ణయాలు తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో పలు కీలక ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలకు ఆమోదం తెలుపుతూ దాదాపు రూ. 1,52,702 కోట్ల నిధులను మంజూరు చేసింది. మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, సెమీకండక్టర్ రంగాలకు ఈ నిధులను కేటాయించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేంద్రం భారీ కేటాయింపులు చేసింది. చెరుకు రైతులకు తీపి కబురు అందించింది. 2026-27 సంవత్సరానికి గాను చెరుకు 'ఫెయిర్ అండ్ రెమ్యునరేటివ్ ప్రైస్' కోసం ఏకంగా రూ. 1 లక్ష కోట్లను కేటాయించింది. కాటన్ మిషన్.. పత్తి ఉత్పాదకతను పెంచేందుకు 'మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ' కింద రూ. 5,659 కోట్లు మంజూరు చేసింది. టెక్నాలజీ రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు సెమీకండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు ప్రకటించింది. క్రిస్టల్ మ్యాట్రిక్స్ లిమిటెడ్.. సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటు కోసం ఈ సంస్థకు రూ. 3,068 కోట్లు కేటాయించారు. సుచి సెమికాన్ ప్రైవేట్ లిమిటెడ్.. మరో యూనిట్ కోసం రూ. 868 కోట్లు మంజూరు చేశారు. రైల్వే నెట్‌వర్క్‌ను బలోపేతం చేసేందుకు మూడు కీలక మార్గాల్లో 3వ, 4వ లైన్ల నిర్మాణానికి ఆమోదం తెలిపారు.

## తమిళ ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా పని

### అభినందించిన మోడీ, రాహుల్‌కు విజయ్ కృతజ్ఞతలు

**చెన్నై,మే5 నేషనలిస్ట్ వాయిస్**



తమిళనాడు ప్రజల శ్రేయస్సే తమ ఏకైక లక్ష్యమని టీవీకే చీఫ్ విజయ్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో అద్భుత ఫలితాలు సాధించిన అనంతరం ఆయన తొలిసారి 'ఎక్స్' వేదికగా స్పందించారు. తమ పార్టీ విజయాన్ని అభినందించిన ప్రధాని నరేంద్ర మోదీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వేర్వేరుగా పోస్టులు పెట్టారు.ప్రజల శ్రేయస్సే తమ ఏకైక లక్ష్యమన్న విజయ్.. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రగతి, తమిళనాడు ప్రజల సంక్షేమంపై దృష్టిసారిస్తామని తెలిపారు. ఈ కృషిలో కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ఈ సందర్భంగా ప్రధానిని కోరారు.

## తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం



- గ్లోబల్ సర్వీస్ హబ్
- సుమారు 3,000 మందికి కొత్త ఉద్యోగ అవకాశాలు
- ఐటీ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్,మే5 నేషనలిస్ట్ వాయిస్**

హైదరాబాద్‌లో జర్మనీకి చెందిన అంతర్జాతీయ దిగ్గజం బీఏఎస్ఎఫ్ గ్లోబల్ సర్వీస్ హబ్‌ను ఏర్పాటు చేయనుంది. ఈమేరకు తెలంగాణ ప్రభుత్వానికి కీలక ఒప్పందం కుదిరింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 3,000 మందికి కొత్త ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు సంస్థ ప్రతినిధులు లెటర్ ఆఫ్ ఇంటెంట్ అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను స్థాపించనున్నట్లు ప్రకటించారు. ఈ హబ్ ఫైనాన్స్, హ్యూమన్ రిసోర్సెస్ సేవలకు వ్యూహాత్మక కేంద్రంగా పని చేయనుంది. గ్లోబల్ సర్వీస్ డెలివరీ నెట్‌వర్క్‌కు హైదరాబాద్ కీలక కేంద్రంగా మారనుంది.160 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ అంతర్జాతీయ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 200 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. హైదరాబాద్‌లో భారీ పెట్టుబడి ద్వారా తన సేవలను మరింత విస్తరించనుంది. తెలంగాణలో మరో మెగా గ్లోబల్ కంపెనీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడంపై ప్రభుత్వం సంతోషం వ్యక్తం చేసింది.

## కాళేశ్వరం అవినీతిపై చర్యలేవీ

### కెసిఆర్‌ను అరెస్ట్ చేసే దమ్ము లేదా

### కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు

**కరీంనగర్,మే5 నేషనలిస్ట్ వాయిస్**



సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము రేవంత్ రెడ్డికి లేదా అని ప్రశ్నించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. విద్యుత్ కొనుగోళ్ల అవినీతిపై రేవంత్ మళ్లీ వెనకడుగు వేస్తున్నారని విమర్శించారు. 'కేసీఆర్‌తో బేరం కుదరలేదా. ఢిల్లీకి మూటలు సరిగా ముట్టడం లేదా. అన్ని కేసులను సీబీఐకి ఎందుకు అప్పగిస్తారు' అంటూ మండిపడ్డారు. రైతులు ఏడుస్తున్నారని.. వారి విషయంలో ప్రభుత్వానికి మానవత్వం లేదని కేంద్ర మంత్రి విరుచుకుపడ్డారు. ఎంతమంది చనిపోతే రేవంత్ రెడ్డి కళ్లు చల్లబడతాయంటూ వ్యాఖ్యానించారు.

## ఆదాయం దక్కేలా ఇనుప ఖనిజ వినియోగం

### అధికారులతో సిఎం చంద్రాబాబు

**అమరావతి,మే5 నేషనలిస్ట్ వాయిస్**



రాష్ట్రానికి ఆదాయం, యువతకు ఉపాధి కల్పించే విధంగా రాష్ట్రంలోని ఇనుప ఖనిజ నిక్షేపాలను వినియోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ ఇండియా సంస్థ 17.8 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నక్కపల్లి వద్ద ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేస్తుండగా, జేఎస్‌డబ్ల్యు సంస్థ రాయలసీమలో భారీ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. రాష్ట్రాన్ని స్టీల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఇనుప ఖనిజం లభ్యత అద్భుత అవకాశం అని తెలిపారు. గనుల శాఖపై క్యాంపు కార్యాలయంలో నేడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర, ప్రభుత్వ సలహాదారుసతీష్ రెడ్డి, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా, ఏపీఎండీసీ వైస్ చైర్మన్, ఎండీ ప్రవీణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## జనాదేశాశ్‌ను చోరీచేసిన బిజెపి

### మరోమారు రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ,మే5 నేషనలిస్ట్ వాయిస్**

బెంగాల్, అసోంలో ఓటు చోరీ జరగిందని విపక్షనేత రాహుల్ మరోమారు ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) ఓటమి చెందడంతో కొందరు కాంగ్రెస్ నేతలు సంబరాలు చేసుకోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో జనాదేశాన్ని బీజేపీ చోరీచేసిందని ఆరోపించారు. ఇది కేవలం ఓ పార్టీ ఓటమి కాదని, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను కూనీ చేసే ప్రమాదకర పరిణామం అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. సంకుచిత రాజకీయ ప్రయోజనా లను పక్కనపెట్టి.. దేశ ప్రజాస్వామ్య పరిరక్షణపై అన్ని పార్టీలు దృష్టి సారించాలని ఈ సందర్భంగా రాహుల్ పిలుపునిచ్చారు.

## ఒకే ఒక్క ఓటుతో మాజీమంత్రి ఓటమి

### టివికె చేతిలో ఒక్క ఓటుతో ఓడిన పెరియకరుప్పన్

**చెన్నై,మే5 నేషనలిస్ట్ వాయిస్**



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ సృష్టించిన ప్రభంజనంలో పలువురు చిత్తయ్యారు. విజయ్ నేతృత్వంలోని ఆ పార్టీ 108 సీట్లు సాధించి.. అత్యధిక స్థానాలు గెలిచిన పార్టీగా అవతరలించింది. డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలు తర్వాత స్థానాల్లో నిలిచాయి. అయితే విజయ్ వేవ్‌లో డీఎంకే నేతలు చెల్లా చెదురయ్యారు. ఆ రాష్ట్ర సహకార శాఖ మాజీ మంత్రి కేఆర్ పెరియకరుప్పన్ అనూహ్య రీతిలో ఓటమి పాలయ్యారు. ఆయన కేవలం ఒకే ఒక్క ఓటు తేడాతో ఓటమి చెందారు. తిరుప్పత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తమిళగ వెట్రి కజగం పార్టీ నుంచి సీనివాస సేతుపతి పోటీ చేశారు.

## మమత వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధం

### రాజీనామా చేయనంటే డిస్మిస్ చేస్తారు

### అసోం సిఎం హిమంత్ బిశ్వశర్మ ఘాటు వ్యాఖ్యలు

**గువాహటి,మే5 నేషనలిస్ట్ వాయిస్**



పశ్చిమబెంగాల్‌లో తాను ఓడిపోలేదని, రాజీనామా చేసేది లేదని టీఎంసీ అధినేత్రి మమతాబెనర్జీ చేసిన వ్యాఖ్యలపై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఘాటుగా స్పందించారు. 'అప్పుడు ఒకటే మార్గం ఉంటుంది. డిస్మిస్ చేయడమే' అని ఒక ఇంటర్వ్యూలో ఆయన పేర్కొన్నారు. చాలా కాలంగా ఆమెను ప్రజలు భరిస్తూ వచ్చారని వ్యాఖ్యానించారు. ఇంకా భరించరని, రాజ్యాంగ విరుద్ధ ప్రకటనలు చేయడం ద్వారా ఆమె నైజం ఏమిటో మరోమారు తెలిసిందన్నారు. ఓటమి తరవాత హుందాగా ఒప్పుకుని రాజీనామా చేయాల్సింది పోయి, ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చట్టం ఒప్పుకోదన్నారు.

# ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా కల్పించాలి

- పోలవరంకు జాతీయ హోదా ఇచ్చి, తెలంగాణను విస్మరిస్తే ఎలా
- ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వక పోవడం వివక్షే
- ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం సరికాదు
- నిధుల విడుదలలో జాప్యం చేయడం రైతుల్ని మోసం చేయడమే
- పంట వ్యర్థాలను కాల్చకుండా బయో గ్యాస్ ప్లాంట్‌లకు సరఫరా
- ప్రధాని మోడీకి భట్టి విక్రమార్క విజ్ఞప్తి

**రాజన్నసిరిసిల్ల,మే5 నేషనలిస్ట్ వాయిస్**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనను పురస్కరించుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో డిజైన్ చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తక్షణమే జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. సిరిసిల్లా జిల్లా గంబిరావుపేట గ్రామంలోని పంతులుగారి తోటలో బయోస్ట్రాటమ్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటేడ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి మంగళవారం డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్ లతో కలిసి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణలోని ఒక ప్రధాన సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తామని నాటి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందని ఆయన గుర్తు చేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినప్పటికీ, తెలంగాణలో ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా ఆ హోదా కల్పించకపోవడం తెలంగాణ రాష్ట్రం పట్ల చూపుతున్న వివక్షతకు నిదర్శనమన్నారు. తెలంగాణలో రైతులు పండించే ప్రతి పంటను కేంద్రం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం, నిధుల విడుదలలో జాప్యం చేయడం రైతుల్ని మోసం చేయడమేనని ఆయన విమర్శించారు.




## తమిళనాట కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కసరత్తు

### 7న ప్రమాణం చేస్తామని ప్రకటించిన టివికె

### గవర్నర్‌కు లేఖ రాసిన టివికె చీఫ్ విజయ్

**చెన్నై,మే5 నేషనలిస్ట్ వాయిస్**



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఏకైక పెద్ద పార్టీగా నిలిచిన తమిళగ వెట్రి కళగం పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహకాలు చేస్తోంది. పార్టీ అధినేత విజయ్ శాసనసభాపక్ష నేతగా ఎన్నిక కావడంతో ఈనెల 7న కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ప్రమాణస్వీకర కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నాయి. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అనూహ్యంగా 108 స్థానాల్లో విజయం సాధించిన ప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 118 సీట్లను దక్కించుకోలేకపోయింది. మెజారిటీకి మరో 10 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం ఉంది. టీవీకే సారథ్యంలోని ప్రభుత్వానికి మద్దతిచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సుముఖంగా ఉందని వినిపిస్తోంది. వామపక్ష పార్టీలు సైతం టీవీకే నేతలతో సంప్రదింపులు సాగించనున్నట్టు చెబుతున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్-5, వీసీకే-2, సీపీఐ-2, సీపీఎం-2 సీట్లు గెలుచుకున్నాయి. ఐయూఎంఎల్, డీఎండీకే, పీఎంకే పార్టీలను నుంచి కూడా టీవీకేకు మద్దతు లభించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

# కార్మిక వర్గ పితామహుడు, పెట్టుబడిదారుల గుండెల్లో గునపం లాంటి మహోన్నతమైన వ్యక్తి కారల్ మార్క్స్

### సిపిఐ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

ప్రపంచ కార్మిక వర్గానికి పితామహుడు, కార్పొరేట్, పెట్టుబడిదారుల గుండెల్లో గునపం లాంటి మహోన్నతమైన వ్యక్తి కారల్ మార్క్స్ అని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో కారల్ మార్క్స్ 209 వ జయంతి వేడుక జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,కార్యవర్గ సభ్యులు వి.ఎస్.బోస్,యూసఫ్, వాసిరెడ్డి సీతారామయ్య,పంజాల శ్రీనివాస్,ఎస్.బాల్ రాజ్ లతో కలిసి కారల్ మార్క్స్ చిత్ర పటానికి వెంకటరెడ్డి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ కారల్ మార్క్స్ 1818 మే5 న జర్మనీలో దేశంలో జన్మించాడని 65 సంవత్సరాలు జీవించి,14 మార్చి 1883లో లండన్ నగరంలో మరణించారని ఆయన తన మొత్తం జీవితాన్ని మానవజాతికి వారి అధ్యయనానికే వెచ్చించారని, మానవసమాజం స్థూలంగా ఆదిమ, బానిస, ఫ్యూడల్,పెట్టుబడిదారీ యాజమాన్య పద్ధతుల్లోకి మారే విధానాన్ని వివరించారని,ఇపుడున్న పెట్టుబడిదారీ సమాజంలో ఉత్పత్తి పెరుగుదలకు ఉత్పత్తి సాధనాలు,భూమి, యంత్రాలు వగైరా వనరుల పై ప్రయివేటు వ్యక్తుల యాజమాన్యం ఆటంకమైనపుడు సామాజిక విప్లవం ద్వారా సోషలిస్టు వ్యవస్థ దోపిడీలేని వ్యవస్థకు పరిణామం చెందటం అనివార్యమని నిరూపించాడని.మార్క్స్ గొప్పదనమంతా వివిధ దశల్లో ఈ మార్పులకు కారణాలను విశ్లేషించటం జరిగిందని అన్నారు.నేడు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం ఎదుర్కొంటున్న ప్రతికూల పరిస్థితులు,ఆటంకాలను మనం పరిశీలించాల్సి అవసరం ఉందని,ఈ ఆటంకాలు ఇపుడే కొత్తగా ఏర్పడినవి కావనీ,ప్రపంచ శ్రామికోద్యమ చరిత్రంతా పరిశీలిస్తే అనేక సందర్భాలలో ఉద్యమం దెబ్బతినటం,తిరిగి పుంజుకోవటం,రెట్టింపు బలంతో ముందుకు సాగటం మనం గమనించాలని కార్మిక,కమ్యూనిస్టు శ్రేణులకు వెంకటరెడ్డి పిలుపునిచ్చారు ప్రపంచ వ్యాపితంగా కారల్ మార్స్ రచనల వల్ల అనేక దేశాల కార్మిక వర్గం దోపిడీ నుండి విముక్తి పొందుతున్నారని,కార్మిక లోకానికే కాకుండా ప్రజల జీవన విధానాలపై కూడా ఆయన రచనల ప్రభావం ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్, జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యూసఫ్ ,వాసిరెడ్డి సీతారామయ్య, ఎస్. బాల్ రాజ్, సీపీఐ,ఎఐటీయూసి రాష్ట్ర నాయకులు అందె స్వామి,పొనగంటి కేదారి,నరసింహ,వెంకటేష్, ప్రవీణ్,కరుణ, మణికంఠ రెడ్డి,బోయిని అశోక్ , టేకు మల్ల సమ్మయ్య,కసిరెడ్డి సురేందర్ రెడ్డి, నాగెల్లి లక్ష్మారెడ్డి,న్యాలపట్ల రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# రూ.కోటితో 17 ఓపెన్ జిమ్ ల ఏర్పాటు

- నాల్కో సహకారంతో జిమ్ లను ఏర్పాటు చేసిన మలయప్ప ఫౌండేషన్
- దుర్శేడు, కిసాన్ నగర్ లో ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- జాతీయ ఉపాధి హామీ నిధులతో కమాన్ పూర్ లో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ "ఫిట్ ఇండియా' నినాదాన్ని పురస్కరించుకుని కరీంనగర్ ప్రజలకు ఓపెన్ జిమ్ లు అందుబాటులోకి వచ్చాయి. దాదాపు కోటి రూపాయల వ్యయంతో 17 డివిజన్లలో ఓపెన్ జిమ్ లను ఏర్పాటవుతున్నాయి. నాల్కో సంస్థ అందిస్తున్న సీఎస్సార్ నిధుల సహకారంతో మలయప్ప ఫౌండేషన్ నిర్వాహకులు ఈ ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేస్తున్నరు. అందులో భాగంగా ఈరోజు నగరంలోని కిసాన్ నగర్ అంబేద్కర్ యూత్ క్లబ్ సమీపంలో, దుర్శేడులో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు ఓపెన్ జిమ్ లను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, స్థానిక కార్పొరేటర్లతో కలిసి ఆయా ఓపెన్ జిమ్ లను కేంద్ర మంత్రి ప్రారంభించారు. కేంద్ర మంత్రి సహకారంతో పూర్తిగా ప్రైవేట్ సంస్థలు అందిస్తున్న సీఎస్సార్ నిధులతోనే ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేసినట్లు మలయప్ప ఫౌండేషన్ డైరెక్టర్లు డాక్టర్ గడ్డం అరుంజయ్, గడ్డం అనూష తెలిపారు. నిత్యం ఉరుకులు పరుగులతో ఉద్యోగాల్లో బిజీగా ఉంటూ శారీరక ఫిట్ నెస్ ను కోల్పోతున్న వారికి ఈ ఓపెన్ జిమ్ లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. కరీంనగరలో మొత్తం 17 డివిజన్లలో వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. కరీంనగర్ ప్రజలంతా ఈ ఓపెన్ జిమ్ లను ఉపయోగించుకుని శారీరక ధృఢత్వాన్ని పెంచుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు. అంతకుముందు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కొత్తపల్లి మండలంలోని కమాన్ పూర్ గ్రామంలో రూ.20 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద గత ఆరేళ్లుగా వందల కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు చెప్పారు. ఈ సారి సైతం తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నిధులు మంజూరయ్యాయని, వాటితో సీసీ రోడ్లతోపాటు ఇతర అభివృద్ధి పనులకు వెచ్చిస్తున్నట్లు తెలిపారు.






# గడ్డపోతారం మున్సిపాలిటీలో కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక పూర్తి

**జిన్నారం / నేషనలిస్ట్ వాయిస్ :**

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని గడ్డపోతారం మున్సిపాలిటీలో కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికలు మంగళవారం విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థులు విజయం సాధించారు.జనరల్ మహిళ కోటాలో పులిగిల్ల లక్ష్మీ ప్రకాశ్, జనరల్ పురుషుల కోటాలో ఎం. రవీందర్ ఎన్నికయ్యారు. అలాగే మైనారిటీ మహిళ కోటాలో రైస ఖాతూన్, మైనారిటీ పురుషుల కోటాలో ఎం.ఏ. సమీర్ విజయం సాధించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు. కొత్తగా ఎన్నికైన కో-ఆప్షన్ సభ్యులకు స్థానిక నాయకులు అభినందనలు తెలిపారు.అయితే బీఆర్ఎస్ నాయకులు నారాబోయిన సరిత శ్రీనివాస్ కు మొదట కో ఆప్షన్ సభ్యులుగా ఇస్తామని చెప్పి, లక్ష్మి ప్రకాష్ చారికి ఇచ్చారని, బీఆర్ఎస్ అధిష్టానం ఉద్యమకారులను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.




# రేణుక ఎల్లమ్మ దీవెనలు ప్రజలపై ఉండాలి

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి

**చిట్యాల మే 5 నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

రేణుక ఎల్లమ్మ తల్లి, చల్లని చూపు, దీవెనలు, ఎల్లవేళలా, అందరిపై ఉండాలని,బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి -సత్యపాల్ రెడ్డి అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ తల్లి 5వవార్షికోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమానికి మంగళవారం కీర్తి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గౌడ కులస్తులు వార్షికోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, తల్లి ఆశీస్సులు అందరికీ ఎల్లవేళలా ఉండాలని, గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ దీవెనలు ప్రజలపై ఉండి ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టశ్వర్యాలతో సుఖశాంతులతో ఉండాలని ఆమె కోరుకున్నారు. గౌడ సంఘం కమిటీ ఆధ్వర్యంలో కీర్తి రెడ్డి ని శాలువాతో సన్మానించారు.ఈకార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల రాజు, బుర్ర రాజకుమార్ గుర్రపు రాజు బుర్ర నరేష్ ఆముదాలపెల్లి శ్రీనివాస్ , బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్, చింతల రాజేందర్, వల్లాల ప్రవీణ్, గుండ మణికుమార్, కేంసారపు ప్రభాకర్, పెరుమాండ్ల రాజు, బుర్ర రాహుల్ బుర్ర తిరుపతి , గౌడ కుటుంబాలు, తదితరులు పాల్గొన్నారు.



# చిట్యాల లో మాజీ శాసనసభ్యుడు గండ్ర వెంకట రమణారెడ్డి జన్మదిన వేడుకలు

**చిట్యాల మే 5 నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

చిట్యాల మండల కేంద్రంలో భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్ , బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు ఘౌటం నవీన్, టౌన్ అధ్యక్షులు బుర్ర శ్రీధర్, ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, నాయకులు పాండాల వీరస్వామి, పెరుమాండ్ల రవీందర్, జంబల చంద్రమౌళి సాద మల్లయ్య, దామెర రాజు, చందు, కైలాపూర్ సర్పంచ్ కొడారి ఓదెలు, వేముల హరీష్, పుల్లూరి నారాయణరావు, జెట్టి కుమార్, చేరి రవీందర్, ముడుతన పెల్లి రాజు, మెడిపెల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.




# తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ప్రణాళిక

### ఎమ్మెల్యే జిఎంఆర్ జలమండలి అధికారులతో సమీక్ష

**పాటన్ చెరు/ నేషనలిస్ట్ వాయిస్ :**

ప్రస్తుత వేసవి కాలంలో కాలనీలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని.. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితులను సమీక్షించాలని జలమండలి అధికారులకు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. మంగళవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని కాంప కార్యాలయంలో అమీన్పూర్ సర్కిల్, పటాన్చెరు సర్కిల్ జలమండలి అధికారులతో తాగునీటి పంపిణీ పై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఆటంకాలు లేకుండా తాగునీరు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. సరిపడ నీరు అందించలేని పక్షంలో.. నూతన బోర్లు వేయడంతో పాటు.. ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని ఆదేశించారు. నూతన కాలనీలకు సైతం మంచినీటి సరఫరా అందించేందుకు పైపులైన్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఇప్పటికే ఈ అంశంపై జలమండలి అండి అశోక్ రెడ్డితో సైతం చర్చించడం జరిగిందని గుర్తు చేశారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సరఫరా తీరుపై సమీక్షించాలని కోరారు. మంచినీటి పంపిణీ పై ప్రజల నుండి ఫిర్యాదులు తలెత్తకుండా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ప్రధానంగా నీటి కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని తెలిపారు. పాడైన బోర్లు, పైపులైన్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఇందుకు అధికారులు స్పందిస్తూ..ఇప్పటికే సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. అవసరమైన చోట కొత్త బోర్లు త్రవ్వడం, నిల్వ ట్యాంకుల శుభ్రపరిచే పనులు చేపడుతున్నామని వివరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో జలమండలి డీజీఎం లు శివకుమార్, శ్రీనివాసరావు, మేనేజర్లు ప్రవీణ్, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికైన రామచంద్రన్ సన్మానించిన ఎస్సై శివానందం

**నేషనలిస్ట్ వాయిస్ / చిన్నశంకరంపేట మే 5: మంగళవారం**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట అంబేద్కర్ సంఘం నేషనల్ అవార్డుకు ఎంపికైన అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు రామచంద్రం ఎస్సై శివానందం మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బాధ్యత రహితంగా ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి బందెల సాయిలు, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు రామచంద్రం, అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గపతి, అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కర్రె సత్తయ్య, మెదక్ కాన్సెన్సీ ఇంచార్జి కర్ణ సాయిలు, అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి బందెల సుధాకర్, అంబేద్కర్ సంఘం నాయకులు జనార్ధన్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రంథాలయాలు విద్యార్థుల విజ్ఞానానికి ఉపయోగపడతాయి

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**

గ్రంథాలయాలు విద్యార్థుల విద్యాభివృద్ధికి, ప్రజల విజ్ఞాన అభివృద్ధికి తోడ్పడతాయని గంపలగూడెం గ్రంథాలయ శాఖ అధికారిణి జ్యోతిర్మయ్ అన్నారు. గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం లో భాగంగా మంగళవారం నాడు గంపలగూడెం గ్రంథాలయంలో విద్యార్థులచే వివిధ రకాల ఆటలు ఆడించడం, కలర్స్ తో బొమ్మలు గీయించడం జరిగింది. అమ్మ చేతి గోరుముద్దలు కథలు చదివించడం చెప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పలువురు పాఠకులు పాల్గొన్నారు. అలాగే తిరువూరు గ్రేడ్ వన్ గ్రంథాలయంలో వేసవి ఉచిత విజ్ఞాన శిక్షణ సదస్సులో భాగంగా ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, సుధీర్ కుమార్, వినయ్ కుమార్ లచే విద్యార్థులకు లూసిడా కాలిగ్రఫీ, చెస్, దేశభక్తి గీతాలు నేర్పించడం అయినదని గ్రంథాలయ అధికారిణి కే పద్మావతి తెలిపారు.



# జిల్లా వైద్య శాఖ అధికారి తుకారం రాథోడ్ నవ లిమిటెడ్ సహకారంతో వాక్సిన్ రూమ్ ప్రారంభోత్సవం

భద్రాద్రి కొత్తగూడెం, మే5(నేషనలిస్ట్ వాయిస్ ):

పాల్వంచ నవ లిమిటెడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీస్ కార్యక్రమంలో భాగంగా శేఖర్ బంజర అర్బన్ హెల్త్ సెంటర్ నందు నిర్మించిన వాక్సిన్ రూమ్ ను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల కొరకు నిరీక్షణాలయం నిర్మించడం కోవిడ్ సమయంలో సెంట్రల్ ఆక్సిజన్ సిస్టమ్ ను ఏర్పాటు చేయడం ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి "నవ లిమిటెడ్" చేస్తున్న కృషిని కొనియాడారు. అనంతరం శేఖర్ బంజర అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణ కుమారి మాట్లాడుతూ వాక్సిన్ సమయంలో రోగులు ఎదురుకుంటున్న సమస్యలను "నవలిమిటెడ్" మేనేజ్మెంట్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి మూడు నెలలలోనే వాక్సిన్ రూమ్ ను నిర్మాణం చేసి అప్పగించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.జి.ఎమ్ సి.హెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ నవలిమిటెడ్ చేస్తున్న ఆరోగ్యం విద్య జీవనోపాదుల కార్యక్రమలను వివరించారు. ఈ కార్యక్రమంలో సి.ఎస్.ఆర్ మేనేజర్ సి.హెచ్. శ్రీనివాసరావు, సివిల్ ఇంజనీర్ ఫణింధ్రచారి, కరుణాకర్, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు, సి.ఎస్.ఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మనోహరాబాద్ మండలంలో ఘనంగా బీజేపీ శ్రేణుల విజయోత్సవ సంబరాలు

మనోహరాబాద్, మే 5. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:

పశ్చిమ బెంగాల్, అస్సాం మరియు పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయాన్ని సాధించిన సందర్భంగా మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు ఉత్సాహభరితంగా సంబరాలు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు మిఠాయిలు పంచుతూ, టపాసులు పేల్చి విజయోత్సాహాన్ని వ్యక్తం చేశారు. మండల అధ్యక్షుడు బక్క వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్ పాల్గొని మాట్లాడారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలకు ఉన్న అపార విశ్వాసానికి ఈ ఎన్నికల ఫలితాలు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. మోదీ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు, అలాగే కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యూహరచన వల్ల దేశవ్యాప్తంగా బీజేపీ జైత్రయాత్ర కొనసాగుతోందని అన్నారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో కూడా కాషాయ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరేందర్ చారి, మండల ప్రధాన కార్యదర్శి కరాటే మల్లేష్ ముదిరాజ్, కాళ్లకల్ గ్రామ అధ్యక్షులు కొత్తూరి మల్లేష్ ముదిరాజ్, మండల నాయకులు, బీజేవైఎం నాయకులు కుమ్మరి నాగరాజు, ఎర్ర కృష్ణ, నర్సుగారి స్వామి, పరుమ్ నరేష్, చెట్టి శ్రీకాంత్, ఊట్ల నాగరాజు, నారం రాజు, రమేష్, కిరణ్, నత్తి బాలరాజు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# నేరాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యం

## -పోలీసుల కట్టుదిట్టమైన చర్యలు ప్రారంభం-తూప్రాన్‌లో నేరాలకు కట్టడి:
## -బంగారు దుకాణాలు, వడ్డీ వ్యాపారులకు పోలీసుల కఠిన హెచ్చరికలు

తూప్రాన్, మే 5. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:

మెదక్ జిల్లా తూప్రాన్ పోలీస్ డివిజన్ పరిధిలో పెరుగుతున్న చోరీలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. బంగారు దుకాణాల యజమానులు, వడ్డీ వ్యాపారులు, బ్యాంకు అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్ కీలక సూచనలు చేస్తూ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు ఆభరణాల దుకాణాలు, వడ్డీ వ్యాపార సంస్థలు నేరగాళ్లకు టార్గెట్ అవుతున్నాయని, అందుకే భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి వ్యాపార సంస్థలో నైట్ పెట్రోలింగ్ పాయింట్ బుక్ తప్పనిసరిగా ఉంచాలని, పోలీసులు రాత్రి సమయంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి సంతకాలు చేస్తారని తెలిపారు.దొంగతనాలకు చెక్ పెట్టేందుకు పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నామని, అను మానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారం లేకుండా నేరాలను అరికట్టడం సాధ్యం కాదని స్పష్టం చేశారు.భద్రతా సర్వేలో భాగంగా ప్రైవేట్, ప్రభుత్వ బ్యాంకులు, ఏటీఎంల వద్ద ఉన్న సీసీ కెమెరాలను సమీప పోలీస్ స్టేషన్‌తో అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఇది నేరాల విచారణలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఇక సైబర్ నేరాలపై ప్రత్యేకంగా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తూ, ఎలాంటి మోసపూరిత కాల్స్, మెసేజ్‌లు వచ్చినా స్పందించకూడదని, వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణపై కూడా దృష్టి సారించిన పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. మద్యం సేవించి వాహనం నడిపితే కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సిఐ లు రంగ కృష్ణ, జాన్ రెడ్డి, వెంకటరాజా గౌడ్ ఎస్ఐలు గంగరాజు, సుభాస్ గౌడ్, రాజు, జ్యోతి, బంగారు దుకాణాల యజమానులు, వడ్డీ వ్యాపారులు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.




# నిరంతర విద్యుత్ సరఫరాపై కాంగ్రెస్ విఫలం

## -బీఆర్ఎస్ పార్టీ నాయకుల విమర్శ
## -విద్యుత్ సబ్ స్టేషన్ ముందు నిరసన

భద్రాద్రి కొత్తగూడెం, మే5(నేషనలిస్ట్ వాయిస్ ):

ప్రజలకు రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. పాల్వంచలో విద్యుత్ సరఫరాలో జరుగుతున్న అంతరాయం తీరుపై మంగళవారం పాల్వంచ విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ధర్నా నిర్వహించి నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 24 గంటల కరెంటు ఇస్తామని హామీ ఇచ్చి రోజుకు 15 నుండి 20 సార్లు కరెంట్ ఆఫ్ చేసి ప్రజలను రైతులను వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కరెంటు కోతలు లేకుండా నాణ్యమైన కరెంటు అందించాలని విద్యుత్ అధికారులకు సూచించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 24 గంటలు కరెంటు ఇచ్చిన ఘనత కెసిఆర్కే దక్కుతుందన్నారు. తక్షణం ప్రభుత్వ శాఖ అధికారులు స్పందించి పాల్వంచకి నిరంతర విద్యుత్తును సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, కనగాల బాలకృష్ణ, మల్లెల రవిచంద్ర, పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్ మూర్తి, ముత్యాల ప్రవీణ్, కార్పొరేటర్ గుగులోత్ రాంబాబు, కార్పొరేటర్ గుణ చరిత్, కాల్వ ప్రకాష్, పత్తిపాటి శ్రీను, జూపెల్లి దుర్గాప్రసాద్, బట్టు మంజుల, కిలారు చిన్న, కొంచెర్ల రామకృష్ణ, చందు నాయక్, నారికట్ల శేఖర్, దాసరి సురేష్, హర్ష, వీరన్న, ఆనంద్, శంకర్, నాయుడు, నాగసత్యం, చంద్రశేఖర్, చింతలచెరువు దుర్గాప్రసాద్, ఆనంద్, ఫిరోజ్, సంపత్ రెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.






# ఇంటర్ పదోతరగతి ఫెయిల్ విద్యార్థులకు ప్రత్యేక సప్లమెంటరీ క్యాంపులు-జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం, మే5(నేషనలిస్ట్ వాయిస్ )

ఇంటర్ పదోతరగతి ఫెయిల్ విద్యార్థులకు ప్రత్యేక సప్లమెంటరీ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న సప్లమెంటరీ క్యాంపులు, పాఠశాలల మౌలిక సదుపాయాలు, అలాగే ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా శాఖ చేపడుతున్న పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎంఈఓలు, విద్యాశాఖ అధికారులు, ఇంటర్మీడియట్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల వారీగా ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థుల వివరాలను సేకరించి ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధి కారులకు సూచించారు. భద్రాచలం, పాల్వంచ, చంద్రు గొండలో నిర్వహిస్తున్న సప్లమెంటరీ క్యాంపుల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని సమీక్షించి ప్రతి విద్యార్థి ఈ క్యాంపులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మే 13 నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. ఈ తరగతుల ద్వారా విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రతి విద్యార్థి హాజరు అభ్యాస పురోగతిపై అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు.జిల్లా వ్యాప్తంగా పదోతరగతి ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం కూడా సమ్మర్ క్యాంపులు నిర్వహించాలని మండలాలు పాఠశాలల వారీగా ఫెయిల్ విద్యార్థుల వివరాలతో సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ క్యాంపుల ద్వారా విద్యార్థుల లోపాలను గుర్తించి లక్ష్యబద్ధంగా బోధన చేపట్టి ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని పాఠశాలల్లో వివిధ దశల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై సమగ్రంగా సమీక్ష నిర్వహించిన కలెక్టర్ అన్ని పనులను సకాలంలో పూర్తి చేయాలని



ఆదేశించారు. పాఠశాలల పునః ప్రారంభానికి ముందే పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో మరుగు దొడ్లు, తాగునీరు, విద్యుదీ కరణ వంటి మౌలిక వసతులు 100 శాతం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మే 12 నుండి విద్యాశాఖ ద్వారా చేపట్టబడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి విజయవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అధికారులు తమ మండలాల్లో చేపడుతున్న చర్యలపై వివరాలు తెలియజేయగా కలెక్టర్ తగిన సూచనలు చేశారు. జిల్లాలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచడం దిశగా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# పారిజాతగిరి క్షేత్రాన్ని దర్శించిన ఏలూరు జిల్లా పరిషత్ చైర్మన్

జంగారెడ్డిగూడెం:మే 5 (నేషనలిస్ట్ వాయిస్ )

ప్రముఖ పుణ్యక్షేత్రమైన గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఏలూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి ఘంటా పద్మశ్రీ మంగళవారం సందర్శించారు. జంగారెడ్డిగూడెం ఉత్తర దిశలో ఏడుకొండలపై, పారిజాత వృక్షాల మధ్య కొలువై ఉన్న స్వామివారిని ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం 10:30 గంటలకు స్వామివారికి అత్యంత వైభవంగా 'స్వర్ణ పుష్ప అర్చన' నిర్వహించారు. 108 బంగారు పుష్పాలతో జరిగిన ఈ అష్టదళ పాద పద్మారాధన సేవలో జిల్లా పరిషత్ చైర్మన్ దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ మరియు వారి బృందం కూడా పాల్గొన్నారు.ఆలయానికి చేరుకున్న చైర్మన్ పద్మశ్రీకి ఆలయ ప్రధాన అర్చకులు నల్లూరి రవికుమార్ ఆచార్యులు పూర్ణకుంభంతో సాదర స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారి శేష వస్త్రాలను చైర్మన్ దంపతులకు బహూకరించారు.అలాగే వేద పండితులు ఆశీర్వచనాలు అందించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.ఈ మేరకు కార్యక్రమ వివరాలను ఆలయ కార్యనిర్వహణాధికారి మీడియాకు తెలియజేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పారిజాతగిరి కొండపై అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

## -రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి -రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి-చర్ల పర్యటనలో జిల్లా కలెక్టర్ అంకిత్





**భద్రాద్రి కొత్తగూడెం,మే5(నేషనలిస్ట్ వాయిస్ ):**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి పాటించాలని రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలనిరోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు.చర్ల మండలంలో మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృత పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించి వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. సత్యనారాయణపురం గ్రామంలోని పెద్దపల్లి--ముమ్మిడివరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ఇప్పటివరకు వచ్చిన ధాన్యం పరిమాణం కొనుగోలు ప్రక్రియ పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలిస్తూ టార్పాలిన్లు హమాలీలు తాగునీరు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయా అనే అంశాన్ని తనిఖీ చేశారు. కేంద్రానికి వచ్చిన రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేగంగా చర్యలు తీసుకోవాలని సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయడానికి తగినన్ని లారీలను ఏర్పాటు చేయాలని సూచించారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం నష్టపోకుండా రక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ట్యాబ్ ఎంట్రీలను ఆలస్యం లేకుండా నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం సత్యనారాయణపురం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. కాకర్లపూడి విజయలక్ష్మి పూర్తి చేసిన ఇల్లు, చినిగిరి రాజు రూఫ్ స్థాయిలో ఉన్న ఇల్లు, కారం నాగరాజు స్లాబ్ దశలో ఉన్న ఇల్లు పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పునాది నుంచి స్లాబ్ వరకు ప్రతి దశలో ఇంజనీరింగ్ ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు.నిర్మాణ పనుల పురోగతి నాణ్యతపై సమీక్ష నిర్వహిస్తూ లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సిమెంట్, ఇసుక, ఇనుము వంటి నిర్మాణ సామగ్రి నాణ్యంగా ఉండేలా చూడాలని పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. గ్రామంలో మంజూరైన 27 ఇళ్లలో 25 ఇళ్లు వివిధ దశల్లో కొనసాగుతుండగా మిగిలిన ఇళ్లకు గ్రౌండింగ్ వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ప్రభుత్వం పేదలకు నాణ్యమైన గృహ వసతి కల్పించడమే లక్ష్యమని పనులు నిర్ణీత గడువులో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు మౌలిక సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. మేటర్నిటీ వార్డు, డయాలసిస్ కేంద్రం మందుల నిల్వ గది వంటగది అవుట్ పేషెంట్ విభాగం తదితర విభాగాలను సందర్శించి సేవల నాణ్యతను తనిఖీ చేశారు.ఓపీ విభాగంలో చికిత్స కోసం వచ్చిన రోగులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకుని సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మందుల నిల్వలను పరిశీలించి అవసరమైన ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా స్టాక్ నిర్వహణను క్రమబద్ధీకరించాలని సూచించారు. రోగులకు అందించే ఆహారం నాణ్యతపై దృష్టి సారిస్తూ శుభ్రతతో కూడిన పోషకాహారం అందించాలన్నారు. ఆసుపత్రి ఆవరణలో 108 అంబులెన్స్ సిబ్బందితో మాట్లాడి అత్యవసర సేవల నిర్వహణపై వివరాలు తెలుసుకుని సమయానికి స్పందిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రిలో త్రాగునీటి కొరత ఉన్నట్లు గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి నిరంతర నీటి సరఫరా కల్పించాలని ఆదేశించారు. ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు శుభ్రత మౌలిక సదుపాయాలు అందేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ఈదయ్య, గృహ నిర్మాణ శాఖ ఏఈ ముకేశ్, ఏఓ లావణ్య, మిషన్ భగీరథ ఏఈలు అరుణ్, రాము, సామాజిక ఆరోగ్య కేంద్రం సూపర్డెంట్ డాక్టర్ సాయి వర్ధన్, డాక్టర్లు రాంప్రసాద్, రవికుమార్, తిరుపతిరావు, జాన్ ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





## తూప్రాన్‌లో అట్టహాసంగా 4వ వార్డు కౌన్సిలర్ జైపాల్ రాథోడ్ నాయక్ జన్మదిన వేడుకలు

**తూప్రాన్, మే 5 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు కౌన్సిలర్ జైపాల్ రాథోడ్ నాయక్ జన్మదిన వేడుకలు మంగళవారం అట్టహాసంగా, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. కింది వాడకట్టు పోతలింగమయ్య దేవాలయం ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించేలా అలంకరించబడగా, పెద్ద సంఖ్యలో అభిమానులు, స్థానిక నాయకులు, స్నేహితులు, యువకులు తరలివచ్చి వేడుకలను విజయవంతం చేశారు. సాయంత్రం ప్రారంభమైన కార్యక్రమంలో ముందుగా జైపాల్ రాథోడ్ నాయక్ భారీ కేక్‌ను కట్ చేయగా, అక్కడున్నవారు హర్షధ్వానాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్నేహితులు, అనుచరులు, సహచర కౌన్సిలర్లు ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఫైర్ గన్‌లతో వెలుగుల కాంతులు ఆకాశాన్ని అలంకరించగా, సంగీతం మధ్య నృత్యాలతో వేడుకలు ఉత్సాహంగా కొనసాగాయి.ఈ సందర్భంగా కురిసిన భారీ వర్షాన్ని కూడా లెక్క చేయకుండా అభిమానులు ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. వర్షం మధ్యే కేక్ కటింగ్, శుభాకాంక్షల పరంపర కొనసాగడంతో కార్యక్రమం మరింత ప్రత్యేకత సంతరించుకుంది. “నాయకుడిపై ప్రజల ప్రేమకు ఇది నిదర్శనం” అని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, జైపాల్ రాథోడ్ నాయక్ ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే ప్రజా ప్రతినిధి అని కొనియాడారు. వార్డు అభివృద్ధికి కృషి చేస్తూ, పేద ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. భవిష్యత్తులో మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. మొత్తం మీద జైపాల్ రాథోడ్ నాయక్ జన్మదిన వేడుకలు తూప్రాన్‌లో ఒక వేడుకలా, ప్రజల ఐక్యతను ప్రతిబింబించేలా అద్భుతంగా సాగాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, అర్. శివశంకర్, టీవీ5 జర్నలిస్ట్ గైనిభైటి భాస్కర్ గౌడ్, కౌన్సిలర్లు చెలిమెల రాములు, ఐలేష్ యాదవ్, బొడ్డు శ్రీనివాస్, బుక్క విజయ్ కుమార్ గుప్త, లయన్ మహమ్మద్ హమ్మద్, గడ్డం ప్రశాంత్ కుమార్, బండ నాగరాజు యాదవ్, మామిండ్ల అనిల్, తీగల శ్రీకాంత్ తదితర ప్రముఖులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అంతటితో కార్యక్రమం ముగియగా, అనంతరం భోజన విందు ఏర్పాటు చేసి హాజరైన వారికి ఆతిథ్యం అందించారు.



## వెజ్,నాన్ వెజ్ మార్కెట్ త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

**మహబూబ్ నగర్ (నేషనలిస్ట్ వాయిస్ జిల్లా రిపోర్టర్ )మే 5**

మహబూబ్‌నగర్ నగరంలో నిర్మాణంలో ఉన్న వెజ్ ఌ నాన్ వెజ్ మార్కెట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలు, వ్యాపారులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. మార్కెట్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించి, పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువులోగా నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ పనులను పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేలా మార్కెట్‌ను అభివృద్ధి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కార్పొరేటర్ చిన్న, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, మోయిాజ్, ఇమ్రాన్, నగర కార్పొరేషన్ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు బియ్యం,నిత్యావసర సరుకులు అందజేత

**బాపట్ల : మే 5 (నేషనలిస్ట్ వాయిస్ ) :**

బాపట్ల జిల్లా వేటపాలెం మండలంలోని రోశయ్య కాలనీలో నివాసం ఉంటున్న మేరీ కమల అనే నిరుపేద మహిళ అనారోగ్యంతో బాధపడుతూ,ఆర్థికంగా ఇబ్బందిగా ఉందని కృతి ఫౌండేషన్ ను సహాయం అడగగా ఫౌండేషన్ సభ్యులు షేక్.గోరె మస్తాన్ సహకారంతో ఆ నిరుపేద మహిళకు మంగళవారం ఫౌండేషన్ చైర్మన్ ఆకురాతి వెంకట అశ్విని ఒక నెలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసర సరుకులను అందజేశారు.

## ద్విచక్ర వాహనాల దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఏర్గట్ల, మే 05, నేషనలిస్ట్ వాయిస్**

ఏర్గట్ల మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో ద్విచక్ర వాహన దొంగల ముఠా సంచరిస్తోందని, ప్రజలు, ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ కొలిప్యాక ఉపేందర్ రెడ్డి సూచించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం రోడ్డు పక్కన వాహనాలను నిలిపి వెళ్తున్న సమయంలో దొంగలు అదును చూసి వాటిని అపహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ?ఇంటి బయట లేదా పంట పొలాల వద్ద వాహనాలను నిలిపినప్పుడు తప్పనిసరిగా హ్యాండిల్ లాక్ వేసుకోవాలని, తాళం చెవులను వాహనాలకు వదిలి వెళ్లకూడదని కోరారు. గ్రామంలో లేదా పరిసరాల్లో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు గానీ, స్థానిక ప్రజాప్రతినిధులకు గానీ సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




## టి ఆర్ వి కె ఎస్ లో భారీగా చేరికలు

**నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 5.**

టి ఆర్ వి కే ఏస్ యూనియన్ సంఘటిత అసంఘటిత కార్మికుల పక్షాన నిరంతరం పోరాడుతుందని టి ఆర్ వి కే ఎస్ రాష్ట్ర అసిస్టెంట్ సెక్రటరీ తిప్పారపు రమేష్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ ఆధ్వర్యంలో వై టి పి ఎస్ నందు వివిధ విభాగాలలో పనిచేయుచున్న పన్నాలాల్ పి శ్యాం కుమార్ డి విజయసింహారెడ్డి ఓఎస్ పి రాంబాబు ఓస్ కే తరుణ్ టి ఆర్ వి కేఎస్ యూనియన్ లో చేరినారు. వారికి యూనియన్ మెంబర్షిప్ ఇచ్చి సంఘములోనికి ఆహ్వానించినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసిస్టెంట్ సెక్రటరీ తిప్పారపు రమేష్, జెన్ కో అసిస్టెంట్ సెక్రటరీ పి సతీష్ కుమార్ రీజినల్ కార్యదర్శి నాదెళ్ల రవికుమార్ రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ దారా ప్రసాద్ రీజనల్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ కే యూసుఫ్, పి వి రమణ, జాయింట్ సెక్రెటరీ ఉమర్ ఫరూక్, ఆర్గనైజింగ్ సెక్రటరీస్ నాగేశ్వరరావు, శేఖర్ బాబు, దొనకొండ ప్రసాద్ రవి మహిళా ప్రతినిధి బండి త్రివేణి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ రామకృష్ణ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సాంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటలు సాగు చేయాలి

-ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని అధిక దిగుబడులు సాధించాలి-పంటల విభిన్నీకరణ ప్రత్యామ్నాయ సాగుతోనే రైతులకు ఆర్థిక భరోసా

-నీటి సంరక్షణ పద్ధతులు మిశ్రమ పంటల సాగుపై రైతులు అవగాహన పెంచుకోవాలి-ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు





**భద్రాద్రి కొత్తగూడెం, మే5(నేషనలిస్ట్ వాయిస్ ):**

రైతులు కేవలం సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా ఆయిల్ పామ్ వంటి వాణిజ్య పంటల సాగును విస్తరించుకోవాలని ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని భువన గార్డెన్స్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు "ఉద్యాన పంటల సాగు"పై నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు పంటల విభిన్నీకరణ అత్యంత ఆవశ్యకమని మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని సూచించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన డ్రిప్ ఇరిగేషన్ ఆటోమేషన్ సిరికల్చర్ ఆయిల్ పామ్ స్టాళ్లను ఆయన పరిశీలించి ఆధునిక పద్ధతులపై ఆసక్తిగా ఆరా తీశారు. నీటి సంరక్షణ పద్ధతులు పాటించడం వల్ల సాగు ఖర్చు తగ్గి లాభాలు పెరుగుతాయని వాతావరణ మార్పులను తట్టుకునే పంటలపై అవగాహన కలిగి ఉండాలని రైతులకు హితవు పలికారు. నిపుణులు వివరించిన సాగు మెళకువలను పాటించి రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. ఆయిల్ పామ్ విస్తీర్ణం పెంపుదల వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు క్షేత్రస్థాయిలో వివరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి కిషోర్, ఉద్యాన అధికారి దేవప్రసాద్, హెచ్.ఈ.ఓ వసంత, టిపిసిఎస్ అధ్యక్షులు మండే హనుమంతరావు, ఏఓలు, ఏఈఓలు రైతులు పాల్గొన్నారు.

# జి ,ఓ , నెంబర్ 7 ను రద్దు చేసి, ఫీజ్ రీయంబర్స్ మెంట్ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

**మహబూబ్ నగర్ (నేషనలిస్ట్ వాయిస్ జిల్లా రిపోర్టర్ )మే 5**



స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ కు మెమోరాండం అందజేసిన అనంతరం బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షుడు బుర్గుపల్లి కృష్ణ యాదవ్ పాత్రికేయులతో మాట్లాడుతూ బీసీ దళపతి ఆర్ కృష్ణ య్య 2008 జనవరి లో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం తో అప్పటి ముఖ్యమంత్రి వై యస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఫీజ్ రీయంబర్స్ మెంట్ పథకాన్ని 2008వ సంవత్సరం నుండి అమలు చేశారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచికూడా ఫీజు రీయంబర్స్ మెంట్ పథకం సాఫీగా కొనసాగడం వలన లబ్ధి పొంది ఉన్నత విద్య నభ్యసించిన లక్షలాదిమంది బిసి, ఎస్సీ, ఎస్టీ మరియు అగ్రకుల నిరుపేద విద్యార్థులు ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలలో ఉపాధి పొందుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఫీజు బకాయి నిధులను సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల ప్రైవేట్ కళాశాలలు మూతపడే పరిస్థితి దాపురించిందని . అదే గనక జరిగితే ప్రయివేట్ కళాశాలలో చదివే నిరుపేద విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకం అవుతుందని అన్నారు.. ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులను 2026 – 27 విద్యా సంవత్సరం నుండి విద్యార్థుల ఖాతాలలో జమ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.7 ను జారీ చేసిందని అడ్మిషన్ ఫీజులు కూడా చెల్లించలేని పేద విద్యార్థులకు విద్య దూరమయ్యే అవకాశం ఉంది. జీవో నెం.7 వెనక ఫీజ్ రీయంబర్స్ పథకాన్ని ఎత్తేసే కుట్ర ఉందని అన్నారు. జి ఓ నెంబర్ , 7 ను రద్దు చేసి పాత పద్ధతిలోనే ఫీజు రీయంబర్స్ మెంట్ పథకాన్ని అమలు చేసి, సకాలంలో ఫీజు బకాయిలు లేకుండా నిధులను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి రఘు నందన చారి, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, గొడుగు నర్సిములు, రామస్వామి, శ్రీనివాస్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు

## జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి.ఇందిర





**మహబూబ్ నగర్ (నేషనలిస్ట్ వాయిస్ జిల్లా రిపోర్టర్ )మే 5**

భవిష్యత్తులో ఇబ్బందులకు తలెత్తకుండా ఆస్తి తగాదాలను చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి.ఇందిర సూచించారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు హన్వాడ మండల పరిధిలోని ఏనెమీదితాండ గ్రామపంచాయతీ ఆవరణలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ కుటుంబంలో పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తిలో హక్కు ఉందని, ఆస్తి పంపకాలను చట్టబద్ధంగా పరిష్కరించుకుంటే భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండదన్నారు. కుటుంబ సమస్యలను, గెట్టు పంచాయతీలను, చిన్న చిన్న గొడవలను పెద్దగా చేసుకొని కేసుల వరకు వెళ్లకుండా రాజీమార్గంలో పరిష్కారం చేసుకోవాలన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఇరువురిని పిలిపించి సమస్యను పరిష్కరించే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ పరిష్కారం అయ్యే కేసులకు సంబంధించి హైకోర్టులో అపీల్ ఉండదని పేర్కొన్నారు. వయస్సు 18 సంవత్సరాలు నిండని మైనర్లకు వాహనాలు నడపడానికి ఇవ్వరాదని, వాహనాలు మైనర్లకు ఇచ్చిన తల్లిదండ్రులకు, యాజమాన్లకు శిక్షలు తప్పవన్నారు. పిల్లలు చెడు అలవాట్ల బారిన పడకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలని అన్నారు. డ్రగ్స్, పొగ తాగడం వంటి వాటికి బానిసై నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. మహిళలు, పిల్లల చట్టాలు, గృహహింస, ఫోక్సో, ఉపాధి హామీ చట్టాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ చట్ట పరిధిలో నడుచుకుంటే ఎలాంటి సమస్యలు రావని అన్నారు. ఆడపిల్లలకు వయస్సు 18 సంవత్సరాలు, మగవారికి 21 సంవత్సరాల వయస్సు నిండకుండా పెళ్లిళ్లు చేయవద్దని సూచించారు. ఎవరైనా వయస్సు నిండకుండా బాల్యవివాహాలు చేస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాల్య వివాహాలు చేస్తుంటే 1098 కు గాని, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయానికి గాని సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో తహసిల్దార్ కిష్త్యా నాయక్, గ్రామ సర్పంచ్ భీమిబాయి, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఉపసర్పంచ్ నరేష్, గ్రామ పెద్దలు లింగం నాయక్, అంతిరామ్, రాజు నాయక్, పి ఎల్ వీలు యాదయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల మహిళా సమాఖ్య సమావేశానికి హాజరై రుణాల రికవరీలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల డబ్బును సొంత అవసరాలకు వాడుకుంటే కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

# పేద ఇంటి ఆడబిడ్డ వివాహానికి అండగా సర్పంచ్ దంపతులు

## రూ. 5,016 ఆర్థిక సాయం అందజేత

లక్ష్యం ఒక్కటే.. పేదల ముఖాల్లో చిరునవ్వు: బెజ్జారం పావని -భానుచందర్

**ఏర్గట్ల, మే 05, నేషనలిస్ట్ వాయిస్ (ప్రతినిధి)**

ఏర్గట్ల : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ తాళ్ల రాంపూర్ గ్రామ సర్పంచ్ బెజ్జారం పావని – భానుచందర్ దంపతులు మరోసారి తమ ఉదారతను చాటుకున్నారు. 'మన గ్రామం – మన భవిత' కార్యక్రమంలో భాగంగా మంగళవారం గ్రామానికి చెందిన రాంపల్లి లక్ష్మీ – కీర్తిశేషులు భిక్షపతి కుమార్తె వివాహానికి తమ వంతు బాధ్యతగా రూ. 5,016 నగదును మరియు నూతన వస్త్రాలను 'సారె'గా అందజేశారు. ?ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. మా ఊరి ఆడబిడ్డల పెళ్లిళ్లకు సారె పెట్టి అండగా నిలవడం తమ బాధ్యతని, వారి ముఖాల్లో చిరునవ్వు చూడటమే తమకు అసలైన విజయమని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ గ్రామస్తుల సేవలో ఉంటూ, గ్రామాభివృద్ధికి పాటుపడతామని వారు స్పష్టం చేశారు. సర్పంచ్ దంపతుల చొరవపై గ్రామ ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.





# కోలాటం గురువు టీవీ రమణ ఆధ్వర్యంలో అలరించిన చిన్నారుల కోలాటం

**తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 5 (నేషనలిస్ట్ వాయిస్ )**


తాడేపల్లిగూడెం మండలంలోని మాధవరంలో కోలాట నృత్యం నేర్చుకున్న శిష్యులతో గజ్జ పూజా కార్యక్రమం మంగళవారం ఎంతో కోలాహలంగా సాగింది. తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కోలాట గురువు టీవీ రమణ ఆధ్వర్యంలో రెండు నెలలపాటు కోలాట శిక్షణ పొందిన 85 మంది శిష్యులతో ఈ గజ్జ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామంలో నగర సంకీర్తన చేసి తులసి కోట సెంటర్లోని గణపతి ఆలయం వద్ద గజ్జ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన కోలాటం నృత్యాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. కోలాట గురువు టివి రమణ మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే కోలాటం నృత్యాలు నేటితరం యువత నేర్చుకుని రాబోయే తరాలకు అందించాలని సూచించారు. భక్తి భావం, శారీరక వ్యాయామాన్ని ఈ కోలాటం ద్వారా పెంపొందించుకోవచ్చని తెలిపారు. కోలాటం అనేది ఒక భక్తి భావనతో కలిగించే నృత్యం అని ఈ కోలాటం నృత్యం వ్యాపార దృక్పథంలో కాకుండా సేవా భావంతో చూడాలన్నారు. ముందుగా కోలాటం గురువు టీవీ రమణను ఘనంగా సత్కరించారు. చిన్నారుల కోలాట నృత్యాలను తిలకించేందుకు గ్రామస్తులు భారీగా తరలిరావటం విశేషం.





# శ్రీవారిని దర్శించుకున్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**తిరుమల, మే 05 (నేషనలిస్ట్ వాయిస్ ):**



ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మంగళవారం తిరుమల వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం విరామ సమయంలో ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఆయనకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అలాగే దర్శనానంతరం రంగనాయకుల మండపంలో ఆలయ పండితులు ఎంపీకి వేద ఆశీర్వచనం పలికారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు ఆయనను పట్టువస్త్రంతో ఘనంగా సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

# సంపాదకీయం

## ప్రజల ఆకాంక్షలను బిజెపి గౌరవించాలి !

దేశంలో అత్యధిక రాష్ట్రాలు ఇప్పుడు బిజెపి ఖాతాలో పడ్డాయి. మోడీ నామజపంతో పొంగిపోకుండా ప్రజలకు మార్పును చూపాలి. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలకు పరిష్కారం దక్కాలి. విద్య,వైద్యం,ఉపాధి రంగాలకు పెద్దపీట వేయాలి. బిజెపి రావడం వల్లనే ఈ సమస్యలు పరిష్కారం అయ్యాయని ప్రజలు చర్చించాలి. అప్పుడే మార్పు సాధ్యం అవుతుంది. ఇకపోతే మిగతా రాష్ట్రాల్లో ఎలా ఉన్నా..బెంగాల్లో సరిహద్దులకు కంచె వేస్తామన్న బిజెపి హామీ నెరవేర్చాలి. ఇందుకు తక్షణం నడుం బిగించాలి. అలాగే చొరబాటుదారులను గుర్తించి నిర్దాక్షిణ్యంగా ఏరి పారేయాలి. ఎందుకంటే చొరబాటుదారులు స్థానిక ప్రజలను మించి, పెత్తనం సాగిస్తున్నారు. ఊరూరా జల్లెడ పట్టి వారిని గుర్తించాలి. రోహింగ్యాల విషయంలో ఎలాంటి క్షమాగుణం అవసరం లేదు. భారతదేశం ధర్మసత్రం కాదన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే ఇందుకు కార్యాచరణ సిద్ధం చేయాలి. బెంగాల్‌తో పాటు అసోం, ఈశాన్య రాష్ట్రాలను జల్లెడపడితే తప్ప స్థానికంగా గొడవలు సద్దుమణగవు. ఒక్కొకక్కరిని గుర్తించి, వారి ఆధార్, రేషన్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు వంటివన్నీ లాగేసుకుని సరిహద్దు దాటించాలి. అలాగే సరిహద్దు కంచెపైనా నిర్ణయం తీసుకోవాలి. ఇవే సమస్యలపై బిజెపి పోరాడింది కనుక ప్రభుత్వం ఏర్పాటు కాగానే ప్రథమ కర్తవ్యం ఇదే కావాలి. యావద్భారతంలో ఆసక్తి రేకెత్తించిన ఐదు అసెంబ్లీల ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తే ప్రజలు మార్పును కోరుకున్నారు. బెంగాల్లో మమతా బెనర్జీ 15 ఏళ్ల రాక్షస పాలనను ప్రజలు తమ ఓటుహక్కుతో తిరస్కరించారు. ఇకపోతే తమిళనాటు విజయ్ గెలవడం ఓ సంచలనమే. ఆయన హామీలు గుప్పించారు. తెలుగు రాష్ట్రాల్లో లాగా బంగారం, మహిళలకు నెలనెలా పెన్షన్ లాంటి చెల్లింపులు తదితర హామీలు గుప్పించారు. ద్రవిడ పార్టీల ఆధిక్యాన్ని సవాలు చేస్తూ.. తమిళనాట సినీ హీరో విజయ్ అరంగేట్రంలోనే అదరగొట్టడంలో హామీల బుట్ట కూడా ఉంది. సినీ ఛరిష్మాకు తోడు, హామీలు కూడా కలసి వచ్చాయి. కనుక గత పాలకుల వైఫల్యాలను ముందు పెట్టుకుని విజయ్ నడుచుకుంటేనే నిలదొక్కు కోగలరు. కేరళలో యూడీఎఫ్ మళ్లీ పీఠమెక్కడంతో.. కామ్రేడ్లకు ఇక దేశంలో ఎక్కడా స్థానం లేకుండా పోయింది. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు బెంగాల్, త్రిపుర, కేరళలో అవకాశాలు లేనట్లుగానే భావించారు. ఇది వారి స్వయంకృతమనే చెప్పలి. నేలవిడిచి సాము చేయడం కమ్యూనిస్టులకు అలవాటు. కేరళలో కూడా అదే జరిగింది. పదేళ్ల పినరయ్ విజయన్ అధికారంలో కేరళలో గణనీయమైన మార్పులు గోచరించ లేదు. అస్సాంలో కమలం ముచ్చటగా మూడోసారి జయభేరి మోగించారు. పుదుచ్చేరిలో మళ్లీ సామాన్యుడికే పీఠం దక్కింది. అస్సాం, పుదుచ్చేరి తప్పిస్తే... అంతటా ఓటర్లు మార్పునే కోరుకున్నారు. భారత ప్రజాస్వామ్యంపై నమ్మకం కల్పించిన రోజిది. మన రాజ్యాంగం, రాజ్యాంగ సంస్థలు విజయం సాధించాయి. అని ప్రధాని మోడీ ప్రకటించుకున్నారు. ఒక్కో రాష్ట్రం బిజెపి ఖాతాలో పడుతున్న వేళ ప్రజలకు మేలైన పాలన దిశగా బిజెపి కృషి చేయాలి. లేకుంటే ఈ ఆనందం ఆవిరి కావడానికి కూడా సమయం పట్టదు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు కమలం వికసించిందన్న ప్రధాని మోదీ, ప్రజల ఆకాంక్షలను కూడా పట్టించుకోవాలి. దేశంలో అనేకానేక సమస్యలు ఉన్నాయి. వాటిపై కమలనాథులు దృష్టి సారించాలి. ఇద్దరు ముఖ్యమంత్రులు స్టాలిన్, మమతా బెనర్జీ తాము పోటీ చేసిన స్థానాల్లో ఘోర పరాజయం పాలయ్యారు. ఆయా రాష్ట్రాల్లో పలువురు మంత్రులు మట్టికరిచారు. భవానీపుర్‌లో పోటీ చేసిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన ప్రత్యర్థి, ప్రతిపక్ష భాజపా నేత సువేందు అధికారి చేతిలో ఘోర పరాజయం పాలయ్యారు. ఆమెతోపాటు దాదాపు 20 మంది మంత్రులు ఓడిపోయారు. సువేందు అధికారి రెండు చోట్లా విజయం సాధించారు. ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న సమయంలో మమతా బెనర్జీ తీవ్ర అసహనానికి గురయ్యారు. చివరి వరకూ వేచి ఉండాలని, విజయం తమదేనని మధ్యాహ్నం సమయంలో వీడియో సందేశంలో పేర్కొన్నారు. ఎన్నికల సంఘం, భాజపాపై తీవ్ర విమర్శలు చేశారు. అయితే సాయంత్రానికి తృణమూల్ పరాజయం పరిపూర్ణమైంది. రాజకీయాల్లో కక్షలు కార్పణ్యాలు తగవు. ప్రజలను ప్రజలుగా చూడలేని వారు అధికారానికి అనర్హులు. బెంగాల్లో ప్రజలకు గత పదిహేనేళ్లుగా స్వేచ్ఛ లేకుండా పోయింది. బెంగాల్ విజయంతో భాజపా స్వతంత్రంగా పాలించే రాష్ట్రాల సంఖ్య 15కు చేరనున్నాయి. అదనంగా బిహార్‌లో జేడీయూ, ఆంధ్రప్రదేశ్‌లో తెదేపా, నాగాలాండ్‌లో నాగా పీపుల్స్ ఫ్రంట్, మేఘాలయ లో నేషనల్ పీపుల్స్ పార్టీ తదితరాలతో కలిపి భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల సంఖ్య 21కి చేరుతోంది. దాదాపు 75శాతం రాష్ట్రాలు బిజెపి గుప్పిట ఉన్నట్లే. కనుక పాలనలో మార్పు కనిపించాలి. ప్రజలకు బిజెపి పట్ల అనురాగం పెరగాలి. ఇజెపికి ఓటేసినందుకు ప్రజలు ఆనందపడాలి. అందుకు అనుగుణంగా పాలనా పరమైన మార్పులు రావాలి.

# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో రైతులకు అవగాహన సదస్సు.





**దామరచర్ల నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 5.**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతుల కోసం ఆధునిక వ్యవసాయ పద్ధతులు పంటలపై అవగాహన కార్యక్రమం రైతులకు ఎంతో దోహదపడుతుందని వ్యవ సాయ విత్తన అభివృద్ధి సంస్థ అధికారులు కృష్ణవేణి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త నలిని అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్ -- రైతు వారోత్సవాలు కార్యక్రమం 05.05.2026 మంగళ వారం రోజున ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు దామరచర్ల మండలం లోని లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ప్రజాప్రతినిధులు అయినటువంటి గ్రామ సర్పంచ్ బంటు రేణుక సిరి అలాగే ఉప సర్పంచ్ గాలి ప్రియాంక హాజరు అయ్యారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారిణి, విత్తన అభివృద్ధి సంస్థ అధికారిణి శ్రీమతి. కృష్ణవేణి గారు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీమతి నలిని గారు, ఉద్యాన శాఖ అధికారిణి శ్రీమతి నసీమా గారు, పతంజలి సంస్థ జిల్లా మేనేజర్ డా. మధుసూదన్ రెడ్డి పామ్ ఆయిల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నరసింహ రెడ్డి పాల్గొన్నారు. ఉద్యాన అధికారిణి శ్రీమతి నసీమా ఉద్యాన పంటలపై ప్రభుత్వం ఇస్తున్న రాయితీల గురించి రైతులకు వివరించారు.పతంజలి కంపెని జిల్లా మేనేజర్ డా. మధుసూదన్ రెడ్డి గారు ఆయిల్ పామ్ సాగు మరియు ప్రాముఖ్యత పై రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త శ్రీమతి నలిని పంట మార్పిడి మరియి దాని యొక్క లాబాల గురించి రైతులకి వివరించారు. నరసింహ రెడ్డి గారు వారి యొక్క అనుభవాలు అందేవిధంగా పామ్ ఆయిల్ సాగులో సాధక బాధకాల గురించి రైతులకు వివరించారు. గ్రామ సర్పంచ్ గారు కూడా రైతులకు ఆయిల్పామ్ పైన అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఉద్యాన పంటల విస్తరణ, ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహం, పంటల వైవిధ్యీకరణ అవసరం, ప్రభుత్వ పథకాలపై అవగాహన వంటి అంశాలపై నిపుణులు వివరించారు. రైతులతో ప్రత్యక్ష పరస్పర చర్చ కూడా నిర్వహించబడింది. ఉద్యాన రైతులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని, ప్రభుత్వ పథకాలపై అవగాహన పొందడంతో పాటు ఈ అవకాశాన్ని మంచిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మొక్కజొన్న రైతులను కూటమి ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

- మొక్కజొన్న రైతులకు మద్దతు ధర ఇవ్వాలి.
- సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్.
- సహాయ కార్యదర్శులు కురెళ్ల వరప్రసాద్, అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా.







**ఏలూరు మే 5(నేషనలిస్ట్ వాయిస్ )**

భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఏలూరు ఏరియా సమితి మరియు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు ఏరియా సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఏలూరు మండల తహాశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం. మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని,మొక్కజొన్న రైతాంగాన్ని ఆదుకోవాలని, మొక్కజొన్న రైతుల సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు పోరాడుతామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 13 జిల్లాల్లో సుమారు పన్నెండు లక్షల యాభై వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం క్వింటాకు రూ 2,400 మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపుకుందని,రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వలన దళారులు మొక్కజొన్న రైతుల నుండి 1700 కు కొనుగోలు చేయడం వలన క్వింటాకు 700 రూపాయల చొప్పున మొక్క జొన్న రైతులు ఎకరానికి 21వేలు నష్టపోతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుండి మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.సహాయ కార్యదర్శులు కురెళ్ల వరప్రసాద్, అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి అనేక హామీలను ఇచ్చిందని ఎన్నికల అనంతరం ఆ హామీల అమలకు చర్యలను తీసుకోలేదని ఆరోపించారు. మొక్కజొన్న రైతులు తమ పంటను అమ్ముకోవడానికి ప్రభుత్వం సహాయం చేయకపోవడం వలన దళారుల చేతిలో మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మొక్కజొన్న రైతులను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల తహాశీల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఏరియా కార్యవర్గ సభ్యులు కొల్లూరి సుధారాణి,మావూరి విజయ, గొర్లి స్వాతి,జిల్లా కౌన్సిల్ సభ్యులు భజంత్రీ శ్రీనివాసరావు, ఏరియా కౌన్సిల్ సభ్యులు కొండేటి రాంబాబు, తమ్మిశెట్టి రమణయ్య, బళ్ల కనకదుర్గా రావు, దాచివల్లి ఆదినారాయణ, ఉప్పులూరీ లక్ష్మి, జ్యోతి, కొండేటి మేరీ, ఆలూరి రమేష్,ఎం. ఏ.హాకీమ్, తదితరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం మండల సమాఖ్య ఆధ్వర్యంలో లగురవాయిగూడెం గ్రామ సంఘం ఏసీ ఎల్పీ సమావేశం

**జంగారెడ్డిగూడెం మే 5 ప్రజా వీక్షణం**

జంగారెడ్డిగూడెం మండల సమాఖ్య పరిధిలో గల గుర్వాయిగూడెం గ్రామ సంఘం లో నిర్వహించిన కార్యక్రమంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంభందించి యాన్యువల్ క్రెడిట్ లైవ్లీహుడ్ ప్లాన్(ఆజుసా) నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమము మండలం లో ఈ నెల 1 వ తేదీ నుంచి ప్రారంభించడం జరిగింది. జంగారెడ్డిగూడెం మండలం లో మండల సమాఖ్య పరిధిలో మొత్తం 1555 స్వయం సహాయక సంఘాల 15164 సభ్యులు ఉన్నారు.ప్రతి గ్రామ సంఘం నుండి 2026-27 ఆర్థిక సం.మునకు గాను జివనోపాదుల ప్రణాళిక తయారుచేసుకోవాలి . ప్రభుత్వ ఆదేశముల మేరకు ప్రతి గ్రామ సంఘం నుండి కనీసం 50% సభ్యులను పారిశ్రామికవేత్తలగా తయారు చేయుట లక్ష్యంగా పెట్టుకోవడంజరిగినది .సేవారంగం ఆక్వా, ప్రకృతి వ్యవసాయం,సంపన్నకారి , ఝుఎన్ఝుతీస పౌల్ట్రీ ,సీడ్ కాపిటల్ ,ఎగ్ కార్ట్స్,జుఎ వెహికల్స్ మొదలైన పథకముల పట్ల అవగాహన కల్పించారు. ప్రస్తుతం చేస్తున్న జివనోపాదులతో పాటుగా అదనపు ఆదాయం సంపాదించే విధముగా ఆజుసా తయారు చేయుట జరుగుతుంది. అని అన్నారు

గత ఆర్థిక సంవత్సరంలో ఆజుసా ద్వారా బ్యాంకు రుణాలు 47.53 కోట్ల రూపాయలు రుణాలు అందించడం జరిగినది.రాజ/రూ సబ్ ప్లాన్ ద్వారా రు.ఱట లక్షలు అందించడం జరిగినది. కాబట్టి స్వయం సహాయక సంఘాల సభ్యులందరూ ఆజుసా లో భాగస్వాములై మీకు ఏ విధమైన జివనోపాధులకు ఎంత మొత్తం లో నిధులు అవసరమో తప్పకుండా సంబందిత క్లస్టర్ జజ ల ద్వారా ఆజుసా లో వేలుముద్ర వేయుటం ద్వారా రుణాలు అందుకోవాలని ఆపీ రామారావు తెలియ చేశారు. ఈ కార్యక్రమములో క్లస్టర్ జజ లు ఖ.సురేష్ బాబు , ూ.నాగేంద్ర బాబు, వీఎ నిర్మల కుమారి , స్వయం సహాయక సంఘ సభ్యులు హాజరు అయినారు

# అక్రమంగా పశువుల రవాణా చేస్తున్న ముఠాను అరెస్టు చేసిన కెయుసి పోలీసులు

## - రూ,,లు.20,00,000/- (ఇరవైలక్షల) విలువ గల 89 గోవులు స్వాధీనం

## - 10 లక్షల విలువ గల బ్రీజా కారు స్వాదీనం

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 05 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

అక్రమంగా పశువులను రవాణా చేస్తున్న ముఠాను కెయుసి పోలీసులు అరెస్ట్ చేశారు. సుమారు ఇరవై లక్షల రూపాయల విలువ గల ఎనభై తొమ్మిది గోవులను స్వాధీనం చేసుకొని గోశాలకు తరలించారు. పది లక్షల రూపాయల విలువ గల కారు సహా మరో రెండు కార్లు, పశువుల రవాణాకు వినియోగించిన లారీని కూడా స్వాధీనం చేసుకున్నారు.




పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంఅ అరెస్టు చేసిన నిందితులు మహమ్మద్ ఇబ్రాహీం కూరేషీ, మహమ్మద్ ఇర్ఫాన్, మహమ్మద్ ముకిద్, షేక్ అబ్దుల్ అర్షద్‌లు. పరారీలో ఉన్న కంటైనర్ డ్రైవర్ దేవేందర్ సింగ్ కోసం గాలిస్తున్నారు. వీరు కొంతకాలంగా పశువులను అక్రమంగా రవాణా చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నట్లు సమాచారం. బక్రీద్ పండుగ నేపథ్యంలో చింతూరు ప్రాంతం నుంచి పశువులను కొనుగోలు చేసి జహీరాబాద్ లో అమ్మేందుకు యత్నించారు. రెండు ఆవులు, ఎనభైఏడు ఎద్దులను కొనుగోలు చేసి కంటైనర్‌లో ఎక్కించి కార్లతో ఎస్కార్ట్ చేస్తూ తరలిస్తున్నారు. ఈ క్రమంలో జనగాం సమీపంలో




అనుమానాస్పదంగా కనిపించిన వాహనాలను కొందరు వెంబడించగా, నిందితులు వారిపై దాడికి ప్రయత్నించారు. అనంతరం హసన్ పర్తి చింతగట్టు సమీపంలో వాహనాన్ని ఢీ..కొట్టి ఇద్దరిపై దాడి చేసి గాయపరిచినట్లు పోలీసులు తెలిపారు. వారి కారును దోచుకొని పశువులతో పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోలీసులు వేగంగా చర్యలు చేపట్టి నలుగురు నిందితులను గిర్ని బావి వద్ద పట్టుకున్నారు. స్వాధీనం చేసిన పశువులను ధర్మసాగర్ గోశాలకు తరలించారు. ఇట్టి కేసును కేవలం కొన్ని గంటల్లో ఛేదించిన హనుమకొండ ఎసిపి నరసింహ రావు, కెయు సీఐ .రవి కుమార్, ఎస్సై లు కె.నవీన్ కుమార్, బి.విజయ్ కుమార్, ఎ.కళ్యాణ్, ఖానాపూర్ ఎస్సై.రామ్మోహన్, కెయు పోలీస్ సిబ్బంది అయిన రతన్ కుమార్, రాజు, రాజశేఖర్ ఎఎఓ మహమ్మద్ సల్మాన్ పాషా లను ప్రత్యేకంగా సెంట్రల్ జోన్ డిసిపీ దార కవిత అభినందించారు.

# రైతు పక్షపాతిగా రాష్ట్ర ప్రభుత్వం

## - రైతు సంక్షేమమే లక్ష్యంగా కార్యక్రమాలు

## - రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలన్నీ అమలు

## - రాష్ట్ర స్థాయి రైతు మేళాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 05 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**




రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా వ్యవహరిస్తూ రైతు సంక్షేమమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళాను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తో కలసి ప్రారంభించారు. ఈ మేళాలో ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, సాంకేతిక స్టాళ్లను మంత్రులు సందర్శించి, రైతులతో మమేకమయ్యారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ రైతు సంక్షేమ పథకాలపై అధికారులు అందిస్తున్న వివరాలను ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2022 మే 6న ఇదే మైదానం లో రాహుల్ గాంధీ లక్షలాది మంది సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తరుపున రైతు డిక్లరేషన్ ప్రకటించారని అన్నారు. రైతులను నడిరోడ్డు మీద సంకెళ్లు వేసి చంటి పిల్లలతో నడిపించు కుని పోయిన ప్రభుత్వానికి రైతులు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చు తామని చెప్పారని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం.. ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రభుత్వం రైతు పక్షపాతిగా వ్యవహరిస్తూ రైతుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నదని అన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి పది సంవత్సరాలు తీసుకుంటే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల లోపే రెండు లక్షల రుణమాఫీ 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని తెలిపారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరే అని ప్రకటిస్తే ప్రజా ప్రభుత్వంలో వరి ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయడం తో పాటు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రైతు బంధు పేరుతో సంవత్సరానికి రూ.10,000 ఎకరానికి ఇస్తే ప్రజా ప్రభుత్వంలో రైతు భరోసా పేరుతో 12 వేల రూపాయలు అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అరకొరా సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను తీసుకువచ్చి వ్యవసాయ పనిముట్లను అందిస్తున్నామని అన్నారు. ఆర్ట్స్ కళాశాల మైదానంలో మూడు రోజులపాటు నిర్వహించే రైతు మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కావ్య, నగర మేయర్ సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అవినాష్ రెడ్డి, కుడా చైర్మన్, ఇనుగాల వెంకట్రామ రెడ్డి, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేంద్ర మోహన్, హార్టికల్చర్ సెక్రటరీ యాస్మిన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఒకే ఒక్క ఓటుతో మాజీమంత్రి ఓటమి

## - టివికె చేతిలో ఒక్క ఓటుతో ఓడిన పెరియకరుప్పన్

**చెన్నై,మే5 (నేషనలిస్ట్ వాయిస్ )**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ సృష్టించిన ప్రభంజనంలో పలువురు చిత్తయ్యారు. విజయ్ నేతృత్వంలోని ఆ పార్టీ 108 సీట్లు సాధించి.. అత్యధిక స్థానాలు గెలిచిన పార్టీగా అవతరలించింది. డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలు తర్వాత స్థానాల్లో నిలిచాయి. అయితే విజయ్ వేవ్‌లో డీఎంకే నేతలు చెల్లాచెదురయ్యారు. ఆ రాష్ట్ర సహకార శాఖ మాజీ మంత్రి కేఆర్ పెరియకరుప్పన్ అనూహ్య రీతిలో ఓటమిపాలయ్యారు. ఆయన కేవలఅం ఒకే ఒక్క ఓటు తేడాతో ఓటమి చెందారు.తిరుప్పత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తమిళగ వెట్రి కజగం పార్టీ నుంచి సీనివాస సేతుపథి పోటీ చేశారు. అయితే తాజా ఫలితాల్లో టీవీకే నేతకు 83, 375 ఓట్లు పోలయ్యాయి. ఇక రెండవ స్థానంలో పెరియకరుప్పన్‌కు 83,374 ఓట్లు పడ్డాయి. చాలా ఆసక్తికరంగా ఈ రేస్ కొనసాగింది. చివరి రౌండ్ వరకు పోటీ నువ్వానేనా అన్నట్లుగా సాగింది. చివరి రౌండ్ కన్నా ముందు రౌండ్‌లో 30 ఓట్ల ఆధిక్యంలో డీఎంకే నేత పెరియకరుప్పన్ ఉన్నారు. కానీ అనూహ్యమైన రీతిలో మాజీ మంత్రికి షాక్ తగిలింది. చివరి రౌండ్‌లో టీవీకే నేత సీనివాస సేతుపథ పుంజుకుని విజయాన్ని నమోదు చేశారు. పెరియకరుప్పన్ కన్నా ఒక్క ఓటు ఎక్కువ ఆర్జించారు. దీంతో టీవీకే నేత థ్రిల్లింగ్ విక్టరీ నమోదు చేశారు. తిరుప్పత్తూరు స్థానం నుంచి పోటీ చేసిన బీజేపీ నేత కేసీ తిరుమరన్ మూడవ స్థానంలో నిలిచారు. ఆయనకు 29,054 ఓట్లు పోలయ్యాయి.



# అన్నిరకాల దౌర్జన్యాలు చేశారు

## - తనపై కూడా దాడికి తెగబడ్డారు

## - ఫేస్‌బుక్ పేజీలో మమత ఫోన్‌కాల్ ఆడియో

**కోల్‌కతా,మే5 (నేషనలిస్ట్ వాయిస్ )**

కౌంటింగ్ సెంటర్‌లో తనపై దాడి జరిగినట్లు మమతా బెనర్జీ పేర్కొన్నారు. టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీతో ఫోన్‌కాల్‌లో ఆమె ఈ ఆరోపణలు చేశారు. మమతా బెనర్జీ మాట్లాడిన ఫోన్ కాల్ ఆడియోను ఎంపీ కళ్యాణ్ బెనర్జీ తన ఫేస్‌బుక్ పేజీలో పోస్టు చేశారు. కౌంటింగ్ వద్ద ప్రవర్తన సరిగా లేదని, తుది రౌండ్ల సమయంలో అక్రమాలు జరిగినట్లు మమతా బెనర్జీ తన ఫోన్ కాల్‌లో పేర్కొన్నారు. భబానీపూర్‌లో తుది రౌండ్ల కౌంటింగ్ మా ప్రాంతానివని, ఆ సమయంలో కొందరు గుండాలు కౌంటింగ్ సెంటర్‌లోకి ప్రవేశించారని, నన్ను కొట్టారని, సీఆర్పీఎఫ్ సహాయంతో మా ఏజెంట్లను తోసేశారని మమతా బెనర్జీ ఆ ఫోన్‌కాల్‌లో ఆరోపించారు. కీలక సమయంలో కౌంటింగ్ హాల్‌లోకి తనను ఎంట్రీ కానివ్వ లేదన్నారు. భబానీపూర్‌లో కౌంటింగ్ పక్రియ థ్రిల్లింగ్‌గా సాగింది. 20 రౌండ్ల కౌంటింగ్‌లో కొన్ని సమయాల్లో అటూ ఇటూ వెళ్లింది. ఆరంభంలో మమతా బెనర్జీ రెండు వేల ఓట్ల మెజారిటీతో ఉన్నారు. ఏడో రౌండ్ సమయానికి ఆమె 17 వేల ఓట్లు ఆధిక్యంలోకి వెళ్లారు. ఇక ఆ సమయంలో టీఎంసీ మద్దతుదారులు దాదాపు సంబరాలు చేసుకున్నారు. ఇక తర్వాత ఫలితాల్లో మార్పు మొదలైంది. 14వ రౌండ్ ముగిసే వరకు మమతా బెనర్జీ ఆధిక్యం నాలుగు వేలకు పడిపోయింది. కొన్ని రౌండ్ల తేడాలోనే నాటకీయంగా బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి ఆధిక్యంలోకి వెళ్లారు. ఆ తర్వాత ఆయన 15,105 ఓట్ల తేడాతో విజయాన్ని నమోదు చేశారు. దీంతో దీదీకి షాక్ ఇచ్చాడు సువేంధు. 16వ రౌండ్ వరకు తానే లీడింగ్‌లో ఉన్నట్లు మమతా బెనర్జీ పేర్కొన్నారు. కానీ తమ పార్టీకి చెందిన కౌంటింగ్ ఏజెంట్లను తొలగించిన తర్వాత మార్పు మొదలైనట్లు ఆమె ఆరోపించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లను సరైన సీలింగ్ లేకుండానే స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలించారని, తుది రౌండ్ల కౌంటింగ్ సమయంలో కౌంటింగ్ హాల్‌లో టీఎంసీ ప్రతినిధులు లేరని ఆమె పేర్కొన్నారు. చిత్రహింసకు గురిచేసినట్లు మమతా బెనర్జీ ఆరోపించారు. కేంద్రం, బీజేపీ ఆదేశాల ప్రకారమే ఎన్నికల సంఘం, సీఆర్పీఎఫ్, స్థానిక ఎన్నికల అధికారులు వ్యవహరించినట్లు మమతా బెనర్జీ విమర్శించారు. ఓటర్ రోల్స్‌లోనూ అక్రమాలు జరిగినట్లు ఆరోపించారు. బలవంతంగా ఓట్లను చోరీ చేశారన్నారు. అన్ని ఆధారాలను డాక్యుమెంట్ చేశామని, వాటిని కోర్టులో సమర్పించనున్నట్లు తెలిపారు.ఇది బీజేపీ విజయం కాదు, అనైతిక గేమ్ అన్నారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘోర పరాజయాన్ని చవిచూసింది. తాజాగా ఎన్నికల్లో ఆ పార్టీకి కేవలం 81 సీట్లు మాత్రమే వచ్చాయని తేలింది. బీజేపీ 206 స్థానాల్లో విజయ కేతనం ఎగురవేసింది. అయితే భవానీపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన సీఎం మమతా బెనర్జీ అనూహ్య రీతిలో ఓటమి పాలయ్యారు.ఈ నేపథ్యంలో ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజా తీర్పును చోరీ చేశారని ఆమె అన్నారు. అనైతిక రీతిలో తనను ఓడించినట్లు ఆమె చెప్పారు. అయితే

# ఆకివీడు రామాలయ నిర్మాణం కేసు

## - పిటిషన్‌ను కొట్టి వేసిన ఎపి హైకోర్టు

**అమరావతి,మే5 (నేషనలిస్ట్ వాయిస్ )**

పశ్చిమగోదావరి జిల్లాలోని ఆకివీడులో రామాలయం నిర్మాణం అనుమతులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తే గత 80 సంవత్సరాలుగా అక్కడ రామాలయం ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతోందని హైకోర్టు వ్యాఖ్యానించింది. అన్ని ఆధారాలు, రికార్డులు పరిశీలించిన తరువాత జిల్లా కలెక్టర్, నగర పంచాయితీ కమిషనర్ రామాలయం నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని పేర్కొంది. ఈ నేపథ్యంలో పిటిషన్‌ను కొట్టివేస్తున్నామని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. గతంలో రామాలయం నిర్మాణాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిల్ దాఖలైన విషయం తెలిసిందే. ఈ పిల్‌పై హైకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం విచారణ జరిపిన అనంతరం.. దీనిపై ఇప్పటికే హైకోర్టు సింగిల్ బెంచ్‌లో రిట్ పిటిషన్లు ఉన్నందున అక్కడే తేల్చుకోవాలని తెలిపింది. ఈ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నామని హైకోర్టు చెప్పగా.. డిస్పోజ్ చేయాలని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోరారు. దీంతో ఈ పిటిషన్‌ను హైకోర్టు డిస్పోజ్ చేసింది. అంతేకాకుండా పిల్‌ను ఉపసంహకరించుకున్నట్లు పిటిషనర్ల న్యాయవాది తెలిపారు.

# మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు చిత్రపటానికి పవన్ కళ్యాణ్ నివాళి

హైదరాబాద్:మే 5(నేషనలిస్ట్ వాయిస్ )

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నాదెండ్ల భాస్కరరావు కి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఘన నివాళులర్పించారు. మంగళవారం హైదరాబాద్‌లోని భాస్కరరావు నివాసానికి వెళ్లిన ఆయన, అక్కడ ఏర్పాటు చేసిన నాదెండ్ల చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి అంజలి ఘటించారు. భాస్కరరావు మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసిన పవన్ కళ్యాణ్, అనంతరం ఆయన కుమారుడు, ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తో పాటు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కష్ట సమయంలో మనోహర్ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. గత నెల 22న నాదెండ్ల భాస్కరరావు కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే పవన్ కళ్యాణ్ మంత్రి నాదెండ్ల మనోహర్ కి ఫోన్ చేసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అయితే, ఇటీవల సైనస్ సమస్య కారణంగా పవన్ కళ్యాణ్ శస్త్రచికిత్స చేయించుకోవడం, వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతో ఆయన అప్పట్లో నేరుగా రాలేకపోయారు.ప్రస్తుతం ఆరోగ్యం కాస్త కుదుటపడటంతో, వైద్యుల అనుమతి మేరకు మంగళవారం ప్రత్యేకంగా హైదరాబాద్ చేరుకుని భాస్కరరావు కి నివాళులు అర్పించారు.



# కిట్స్ వరంగల్, ఈఈఈ సీనియర్ ఫ్యాకల్టీ వీర్లపాటి రామయ్యకు పీహెచ్‌డీ ప్రదానం

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 05

(నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)





వరంగల్ లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) విభాగంలో 32 ఏళ్ల బోధన, పరిశోధన అనుభవం ఉన్న సీనియర్ ఫ్యాకల్టీ వీర్లపాటి రామయ్యకు, చెన్నైలోని వెల్ టెక్ రంగరాజన్ డాక్టర్ సగుంతల ఆర్అండ్ డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేసినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. మంగళవారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటన లో, కిట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ, వీర్లపాటి రామయ్య"డీఈఏమాల్మ్‌క్విస్ట్ ఇండెక్స్ ఉపయోగించి భారతీయ విద్యుత్ పంపిణీ సంస్థల పనితీరు అంచనా" అనే శీర్షికతో తన పీహెచ్‌డీ సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారని తెలిపారు. ఆయన చెన్నైలోని వెల్ టెక్ రంగరాజన్ డాక్టర్ సగుంతల ఆర్అండ్ డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి చెందిన ఈఈడీ ప్రొఫెసర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ పర్యవేక్షణలో తన పరిశోధనను పూర్తి చేశారు. వీర్లపాటి రామయ్య, డేటా ఎన్వలప్ మెంట్ అనాలిసిస్, మాల్మ్ క్విస్ట్ ప్రొడక్టివిటీ ఇండెక్స్ పద్ధతులను ఉపయోగించి భారతీయ విద్యుత్ డిస్కామ్‌ల కార్యాచరణ సామర్థ్యం ఉత్పాదకతను మూల్యాంకనం చేయడానికి ఈ పరిశోధనను నిర్వహించారు.ముఖ్య ఫలితాలు చాలా డిస్కామ్‌లు గరిష్ట సామర్థ్య స్థాయిల కంటే తక్కువగా పనిచేస్తున్నాయని, ఇన్‌పుట్ ను గణనీయంగా అధికంగా వినియోగించుకుంటున్నాయని అధిక అగ్రిగేట్ టెక్నికల్ అండ్ కమర్షియల్ నష్టాలను ఎదుర్కొంటున్నాయని ఈ విశ్లేషణ వెల్లడిస్తుంది. కార్యా చరణ సామర్థ్యంలో మోస్తరు మెరుగుదలలు కనిపించి నప్పటికీ, సాంకేతిక పురోగతి క్షీణించింది, దీని ఫలితంగా మొత్తం ఉత్పాదకత పడిపోయింది. విస్తృత ప్రాంతీయ వ్యత్యాసాలు దేశవ్యాప్తంగా సంస్కరణల అమలులో అసమానతలను ఎత్తి చూపుతున్నాయి. సిఫార్సు: భారతదేశంలో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న డిస్కామ్‌ల కోసం దశలవారీ గా, ఏఐ-ఆధారిత డిజిటల్ పరివర్తనను సిఫార్సు చేస్తున్నాము. స్మార్ట్ మీటరింగ్ పైలట్‌లతో ప్రారంభమై, నష్టాల గుర్తింపు సేకరణ ఆప్టిమైజేషన్‌కు పురోగమించి, చివరకు రియల్-టైమ్ గ్రిడ్ నిర్వహణ తో ముగిసే ఈ విధానం, వ్యయ-నష్టాల విష వలయాన్ని ఛేదించడానికి తక్కువ పెట్టుబడితో అధిక ప్రభావాన్ని చూపే మార్గాన్ని అందిస్తుంది. ఇటువంటి ఏఐ-ఆధారిత జోక్యం లేకుండా, సరఫరా సగటు వ్యయం వాస్తవ సగటు రాబడి మధ్య అంతరం కార్యనిర్వహణ అసమర్థత లు తీవ్రమవుతాయి. అందువల్ల, ఆర్థిక స్థిరత్వం సుస్థిర వృద్ధి కోసం వ్యూహాత్మక ఏఐ స్వీకరణ అత్యవసరం అవుతుంది.సామాజిక ప్రాముఖ్యత: ఈ సిఫార్సులు విశ్వసనీయమైన విద్యుత్ సరఫరాకు, ఆర్థిక నష్టాల తగ్గింపునకు, సేవా నాణ్యత మెరుగుదలకు మద్దతు ఇవ్వడంతో పాటు, కాన్ఫరెన్స్ ఆఫ్ ది పార్టీస్ (కాప్ 26) కింద భారతదేశం చేసుకున్న వాతావరణ కట్టు బాట్లకు 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే దార్శనికతకు కూడా దోహదపడతాయి.

ఈ సందర్భంగా రాజ్యసభ ఎంపీ కిట్స్ వరంగల్ ఛైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి, యాజమాన్య సభ్యులు ఇ. వెంకట్రామ్ రెడ్డి, మాజీ హుస్నాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే అండ్ కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వోడితల సతీష్ కుమార్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి, ఇంధన విధాన రంగంలో, భారతదేశంలోని విద్యుత్ డిస్కామ్ ల పని తీరు మూల్యాంకనంపై సమాజానికి మరింత అవసరమైన పరిశోధన చేస్తున్నందుకు ఆయనను అభినందించి, ప్రశంసించారు

ఈ సందర్భంగా, చెన్నైలోని వెల్ టెక్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో పిహెచ్.డి పట్టా పొందిన వీర్లపాటి రామయ్యకు కిట్స్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, పరిపాలనా అధికారి ప్రొఫెసర్ పి. రమేష్ రెడ్డి, నిట్ వరంగల్ ప్రొఫెసర్ డాక్టర్ బి.ఎల్.ఎన్. రాజు, కిట్స్ వరంగల్ అకడమిక్ కౌన్సిల్, డీన్లు అందరూ, విభాగాధి పతులు అధ్యాపకులు, సిబ్బంది, రసాయన శాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ పి.ఆర్.ఓ డాక్టర్ డి. ప్రభాకర చారి అభినందనలు తెలిపారు.

# సామాన్యులను అక్కున చేర్చుకున్న ఓటర్లు

## - ప్రజల్లో ఆదరణతో బెంగాల్లో పనిమనిషి గెలుపు

కోల్‌కతా,మే5 (నేషనలిస్ట్ వాయిస్ )




పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల్లో ఓ మహిళ విజయం ఆసక్తికరంగా మారింది. భాజపా తరపున పోటీ చేసిన కలితా మాఝీ అనూహ్యంగా రాజకీయ యవనికపై దూసుకు వచ్చి ఎమ్మెల్యే అయ్యారు. ఓ సామాన్యురాలని చట్టసభకు తీసుకుని వచ్చిన ఘనత బిజెపిదే అని చెప్పకతప్పదు. ఔస్‌గ్రామ్ నియోజకవర్గంలో ఆమె గెలుపొందారు. టీఎంసీ అభ్యర్థిపై 12,535 ఓట్లతో విజయం సాధించారు. మాఝీ.. గతంలో పలు ఇళ్లల్లో పనిమనిషిగా పనిచేశారు. నెలకు రూ.2,500 సంపాదించేవారు. ఆస్తులు, అంతస్తులు లేకపోయినప్పటికీ.. తన మంచితనంతో ఆమె ఇంతటి భారీ విజయాన్ని సాధించడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. గుస్కారా మున్సిపాలిటీకి చెందిన మాఝీ రాజకీయాల్లోకి రాకముందు పలు ఇళ్లల్లో సహాయకురాలిగా పని చేశారు. 2021 ఎన్నికల్లో భాజపా ఆమెకు సీటు ఇవ్వడంతో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన అభేదానంద థాండర్ చేతిలో ఓడిపోయారు. అయినప్పటికీ స్థానికులతో ఆమెకున్న సంబంధాలపై విశ్వాసంతో భాజపా మరోసారి తాజా ఎన్నికల్లో అవకాశం ఇవ్వడంతో ఈసారి ఆమె తన నమ్మకాన్ని నిలబెట్టుకున్నారు. సాధారణ పౌరులు సైతం ఎన్నికల్లో విజయం సాధించవచ్చని నిరూపించారు. మాఝీ విజయం బెంగాల్ రాజకీయాల్లో ఒక నిర్మాణాత్మకమైన మార్పును సూచిస్తోంది. మరోవైపు తమిళనాడులోనూ ఓ ఆటోడ్రైవర్ టీవీకే తరపున ఎన్నికల్లో పోటీ చేసి ఎమ్మెల్యే అయ్యాడు. టీవీకే అధినేత విజయ్ కారు డ్రైవర్ కుమారుడు కూడా ఈ ఎన్నికల్లో భారీ విజయం సాధించాడు. ఇలా పలుచోట్ల పలు రకాలుగా వార్తలు వస్తున్నాయి.

# లబ్ధిదారులకు జాప్యం లేకుండా రుణాలను అందించాలి

## - హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి







ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 05

(నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)

ప్రాధాన్యత రంగాలకు అధిక రుణాలను బ్యాంకర్లు అందించాలని, పంట రుణాలను ఇవ్వాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో 2025- 2026 వార్షిక సంవత్సరానికి గాను బ్యాంకులు ఇచ్చిన రుణాలపై బ్యాంకర్ల తో జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డిఎల్ఆర్సి), జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ లబ్ధిదారులకు జాప్యం లేకుండా రుణాలను అందించాలని రుణ లక్ష్య సాధనకు సమన్వయం అవసరమని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో హనుమకొండ జిల్లా రుణ లక్ష్యం 15484.29 కోట్లు కాగా ఇందులో 13733.74 కోట్ల రుణ లక్ష్యం సాధించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో బ్యాంకర్లు పునరుత్పాదక సౌర శక్తి (రెనువబెల్ సోలార్ ఎనర్జీ )కి సంబంధించిన రుణాలు, పీఎంఎఫ్ఎంఈ, అగ్రి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ సంబంధించిన రుణాలను అధికంగా ఇవ్వాలన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణాల మంజూరులో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు అత్యధికంగా రుణాలు అందించడంలో రాష్ట్రస్థాయిలో జిల్లాకు గుర్తింపు తీసుకువచ్చినందు కు డిఆర్డిఏ అధికారులు, సిబ్బందిని అభినందించారు.

సమావేశం అనంతరం మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందించడంలో తోడ్పాటు అందించిన ఏపీఎంలు, సీసీలకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. నాబార్డ్ పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ 2026 -27ను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆర్బిఐ ఏజీఎం లక్ష్మీ శ్రావ్య, యూపీఐ డీజీఎం కమలాకర్, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జన్ను మహేందర్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సురేష్, జిల్లాలోని వివిధ బ్యాంకుల మేనేజర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మోత్కూరులో రైతుల రాస్తారోకో

యాదాద్రి భువనగిరి,మే5 (నేషనలిస్ట్ వాయిస్ )

ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. చేతికొచ్చిన పంట కండ్ల ముందే వర్షార్పణం అవుతుంటే కడుపుమండిన రైతులు రోడ్లపై కొచ్చి ఆందోళనలు చేపడుతున్నారు. తాజాగా యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తక్షణమే ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఇబ్బందులను తొలగించాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# పెరిగిన పత్తి ధరలు

## - క్వింటాకు రూ.800 పైగా ధర జంప్

కర్నూలు,మే5 (నేషనలిస్ట్ వాయిస్ )

కర్నూలు జిల్లా ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి ధరలు భారీగా పెరిగాయి. పదిహేను రోజుల్లో పత్తిధర క్వింటాకు రూ.800 పైగా ధర పెరిగింది. ఇప్పటికే పత్తి సీజన్ ముగియడంతో అరకొర పత్తి రైతులు విక్రయానికి తీసుకొస్తుండడంతో వ్యాపారుల మధ్య పోటీ నెలకొనడంతో ధరలు పెరగడానికి కారణమైందని వ్యాపారులు చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ దూది ధరలు పెరి గాయని, దీంతో స్థానిక మార్కెట్ యార్డులో ధరలు పెరగడానికి మరో కారణమని తెలిపారు. ధరలు పెరగడంతో పత్తి రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. 758 క్వింటాల పత్తి విక్రయానికి రాగా.. గరిష్ఠ ధర రూ.9615, మధ్యస్థం రూ.9,300 కనిష్ఠం రూ.5,525 పలికింది.

# అంగరంగ వైభవంగా దాసరిశేషు

# జన్మదిన వేడుకలు





జంగారెడ్డిగూడెం మే 5 ( నేషనలిస్ట్ వాయిస్ )



టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏలూరు జిల్లా టీడీపీ యువ నాయకుడు డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు జన్మదిన వేడుకలు ఆయన స్వగ్రామమైన జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా పరిషత్తు చైర్మెన్ శ్రీమతి గంటా పద్మశ్రీ ప్రసాద్ శేషుతో కేక్ కట్ చేయించారు. అనంతరం ఆవిడ మాట్లాడుతూ దాసరిశేషు మెట్టప్రాంతంలో డైనమిక్ లీడర్ అని ఆయన సేవల్ని గుర్తించి పార్టీ అధిష్టానం రెండోసారి అధికార ప్రతినిధి పదవిని ఇచ్చారని ఆయన రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యే గంటా మురళి రామకృష్ణ, మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబులు శేషుని దుశ్శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ, యూనివర్సిటీలో విద్యార్థి దశ నుంచే చురుకైన పాత్ర పోషించిన శేషు తెలుగుదేశం పార్టీలో అంచెలంచెలుగా ఎదుగుతూ ఉమ్మడి జిల్లాలోనే ఏకైక అధికార ప్రతినిధిగా నియమితులవడం శుభపరిణామం అని ఆయన నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలి అని భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. నియోజకవర్గ నలుమూలల నుండి కూటమి నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. శేషుకి శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబొయిన రామలింగేశ్వరరావు, కొయ్యలగూడెం మండల అధ్యక్షుడు పారేపల్లి రామారావు, కామవరపుకోట మండల అధ్యక్షుడు కీలరు సత్యనారాయణ, మాజీ జిల్లా గ్రంధాలయం చైర్మన్ జయవరపు శ్రీరామమూర్తి, ఏ ఎం సి వైస్ చైర్మన్ మరిశెట్టి సత్యనారాయణ, గంటా సుదీర్, పరిమి సత్యనారాయణ, ఎంపిడివో కృష్ణ ప్రసాద్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు రామలక్ష్మి, జనసేన నాయకులు గురుజు ఉమా మహేశ్వరి, ఆకుల రాకేష్, చింతల నాని, సర్పంచ్ లు ముసునూరి రాము, అడ్డరోడ్డు శ్రీను, దుర్గారావు, పుల్లారావు, నాలి శ్రీను, చెరుకూరి శ్రీధర్, దాకారపు కృష్ణ, జారాం చాందిని, చిల్లపురెడ్డి ఇంద్రాణి, పగడం సౌభాగ్యవతి, బొబ్బర రాజపాల్, పాతురి అంబెడ్కర్, ఆర్యవైశ్య నాయకులు, అధ్యాపకులు, న్యాయవాదులు, డాక్టర్లు, టీచర్లు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, సొసైటీ అధ్యక్షులు పాకలపాటి ప్రసాద్, గంధం గోపాలకృష్ణ, మనికల నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వెలుగు సిబ్బంది, మీడియా విలేఖరులు, కొట్టారు ప్రసాద్, గుమ్మడి ప్రసాద్, ఎలికే తాతారావు తాళ్ళం సొంబాబు, బొబ్బిలి డాన్, డోల విజయ్, కరుణ్, కసుగుర్తి ఉమా, కొంచడా ఉమ ప్రసాద్, ప్రమీల, మారిశెట్టి బాలకృష్ణ, తుటికుంట బ్రదర్స్, రజక సంఘ నాయకులు యువత, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యి శుభాకాంక్షలు తెలిపారు.

# గోవులను రక్షించే క్రమంలో

# చట్టాలను అతిక్రమించ వద్దు

## - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్





ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 05

(నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)

గోవుల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాలను అతిక్రమించవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. మూగ జీవాల అక్రమ రవాణాకు సంబంధించిన నిబంధనలు, చట్టపరమైన అంశాలపై వరంగల్ కమిషనరేట్ పరిధి లోని గో రక్షణ కమిటీలతో వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం కమిషనరేట్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో ముందుగా మూగ జీవాల అక్రమ రవాణాకు నియంత్రణకై తీసుకోవాల్సిన చర్యలపై గో రక్షణ సమితి సభ్యులను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ కమిషనరేట్ పరిధిలో గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకుగాను వరంగల్ పోలీస్ కమిషనరేట్ సరిహద్దుల్లో ప్రత్యేక చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం వాహన తనీఖీలు నిర్వహించబడుతాయని ప్రత్యేకంగా పోలీస్ అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని గోవుల అక్రమ రవాణా జరుగుతున్నట్లుగా సమాచారం వుంటే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలి కాని గోవులను రక్షించాలనే క్రమంలో గో రక్షణ కమిటీ సభ్యులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని ముఖ్యంగా ఇదే సమయంలో అక్రమంగా గోవుల తరలిస్తున్న వాహనాలను అడ్డుకునేందుకు రక్షణ కమిటీ సభ్యులు వాహనాల పై రవాణా చేస్తున్న వాహనాన్ని వెంబడిస్తూ వేగంగా వాహనాలను నడపటం చాలా ప్రమాద కరమని, అలాగే అక్రంగా మూగ జీవాలను తరలిస్తున్న వాహనాలను అడ్డుకునే సమయంలో నిందితులు దాడులకు పాల్పడే అవకాశాలతో పాటు శాంతి భద్రతలు సమస్యలు రావచ్చని, మీరు కూడా ప్రమాదంలో పడే అవకాశాలు వున్నాయని, ఇకపై స్థానికంగా వున్న గో రక్షణ కమిటీ సభ్యుల ఫోన్ నంబర్లను స్థానిక పోలీసుల తో షేర్ చేసుకోవడం ద్వారా నకలీ ఫోన్ కాల్స్‌ను కట్టడి చేయవచ్చని, దీని ద్వారా త్వరితగతిన గోవులను రక్షించే అవకాశం కలుగుతుందని మూగ జీవాలను అక్రమంగా తరలించే వారిని పట్టుకోవడం పోలీసుల బాధ్యతని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తెసుకోబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్‌కుమార్, రాజమహేంంద్ర నాయక్, దార కవిత, ట్రైనీ ఐపిఎస్ మనిషా నేహ్రా,ఏసిపిలు జితేందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, భీంశర్మ, సతీస్‌బాబు, రవీందర్ రెడ్డితో పాటు ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు, గో రక్షణ, బంజరంగ్, విశ్వ హిందు పరిషత్‌కు చెందిన ప్రతినిధులు పాల్గోన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై జంగా రెడ్డిగూడెం పోలీసులు మెరుపు దాడి

జంగారెడ్డిగూడెం మే 5 ( ప్రజావీక్షణం )

జంగారెడ్డిగూడెం మండలం కేతవరం గ్రామ శివారున గల ఒక ఖాళీ ప్రదేశంలో కొంతమంది వ్యక్తులు గుమిగూడి డబ్బులతో పేకాట ఆడుతున్నట్లు జంగారెడ్డి గూడెం ఎస్ఐ వీర ప్రసాద్ కి రాబడిన సమాచారంపై ఈ మేరకు జంగారెడ్డిగూడెం సబ్ ఇన్‌స్పెక్టర్ మరియు వారి సిబ్బంది కలిసి సదరు ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పోలీసుల తనిఖీల్లో పేకాట ఆడుతూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన 8 మంది వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి జూదానికి ఉపయోగిస్తున్న రూ. 42,100/- అక్షరాలా నలభై రెండు వేల వంద రూపాయలు నగదును పోలీసులు సీజ్ చేశారు. పట్టుబడిన ఎనిమిది మంది వ్యక్తులపై ఆంధ్రప్రదేశ్ గ్యాంబ్లింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు చేపట్టారు. మండల పరిధిలో ఎక్కడైనా జూదం, పేకాట వంటి అసాంఘి క కార్య కలాపాలు నిర్వహిస్తే సహించేది లేదని పోలీసులు హెచ్చరించారు. ఇటువంటి చర్యల వల్ల సామాన్య కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందుల పాలవు తాయని, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. ఎవరైనా చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని వెల్లడించారు.



# ఘనంగా ఎర్ర ఏసు కుమార్ జన్మదిన వేడుకలు

జంగారెడ్డిగూడెం మే 5 (నేషనలిస్ట్ వాయిస్ )

యర్రా ఏసు కుమార్ అసిస్టెంట్ రిజిస్టర్ కో ఆపరేటివ్ డిపార్ట్మెంట్ వారి జన్మదిన వేడుకలు జంగారెడ్డిగూడెం బైపాస్ రోడ్డు సమీపంలో బూరుగుపల్లి సూరిబాబు గారి గెస్ట్ హౌస్ దగ్గర ఈరోజు ఘనంగా వారి అభిమానులు జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఏలూరు జిల్లా సహకార అధికారి ఆరిమిల్లి శ్రీనివాస్ జిల్లా సహకార అధికారి ఏలూరు కే వెంకటేశ్వరరావు గారు మక్కినవారిగూడెం చైర్పర్సన్ ఆచంట సూర్యనారాయణ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరవడం జరిగినది అలాగే ఈ కార్యక్రమానికి సహ ఉద్యోగులు జిల్లా నలుమూలల నుంచి హాజరవడం జరిగింది అలాగే ఈ కార్యక్రమానికి జంగారెడ్డిగూడెం పట్టణంలో వారి స్నేహితులు అను వారి కుటుంబ సభ్యులు అలాగే టిడిపి నాయకులు బూరుగుపల్లి సూరిబాబు మరియు కార్పెంటర్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఈర్ని సూరిబాబు జంగారెడ్డిగూడెం పట్టణ ఎస్సీ సెల్ మాజీ ప్రెసిడెంట్ య డ్లపల్లి ఏడుకొండలు జంగారెడ్డిగూడెం 28 వ వార్డు టిడిపి వార్డు కార్యదర్శి దేరంగుల వెంకట్ టిడిపి నాయకులు రాయపాటి సుబ్బారావు అలాగే రాజమండ్రి కి చెందిన ప్రముఖ డెంటల్ డాక్టర్ శ్రీధర్ గారు టొబాకో రైతు నాయకులు పాతూరి జానకి రామయ్య గారపాటి పవన్ కుమార్ నూనె పల్లయ్య బీసీ సంఘం నాయకులు నాయకులు సింగ్ దాస్ రాంబాబు జంగారెడ్డిగూడెం సొసైటీ సెక్రటరీ బోడ ఆనందు తదితరులు కార్యక్రమాన్ని కి పెద్ద ఎత్తున పాల్గొని ఈయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్లు టిడిపి నాయకులుబూరుగుపల్లి సూరిబాబు.




# హైదరాబాద్‌లో చిన్నారి కిడ్నాప్ కలకలం

## - తల్లి ఒడిలో ఉండగా అర్థరాత్రి ఎత్తుకెళ్లిన దుండగులు

హైదరాబాద్,మే5 (నేషనలిస్ట్ వాయిస్ )

హైదరాబాద్‌లో చిన్నారి కిడ్నాప్ కలకలం సృష్టించింది. కుత్బుల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రహదారి పక్కన అర్ధరాత్రి తల్లి ఒడిలో నిద్రిస్తున్న ఆరు నెలల చిన్నారిని దుండగులు ఎత్తుకెళ్లారు. వివరాల్లోకి వెళ్తే.. మల్లారెడ్డి ఆస్పత్రి ఎదురుగా రోడ్డు పక్కన ఉన్న మార్బుల్ షాపు వద్ద ఆదివారం అర్ధరాత్రి నవనీత అనే మహిళ తన నలుగురు పిల్లలతో నిద్రిస్తున్నది. తల్లి నిద్రలో ఉన్న సమయంలో ఒడిలో నిద్రిస్తున్న ఆరు నెలల చిన్నారి ఆశను ఎవరో దుండగులు ఎత్తుకెళ్లారు. కాసేపటికి మెలకువ వచ్చిన నవనీత చుట్టుపక్కల వెతకగా పాప కనిపించకపోవడంతో ఆందోళనకు గురైంది. వెంటనే కుత్బుల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తల్లి నవనీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం సమీపంలోని సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలిస్తున్నారు.

# మద్ది ఆలయంలో అష్టోత్తర పూజలు

జంగారెడ్డిగూడెం మే 3 (నేషనలిస్ట్ వాయిస్ )

జంగారెడ్డిగూడెం మండలము, గురవాయిగూడెం గ్రామము నందు తెల్ల మద్ది చెట్టు క్రింద స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి దర్శనార్ధము చుట్టు ప్రక్కల గ్రామముల నుండియే గాక సుదూర ప్రాంతముల నుండి అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ స్వామి వారి ఆలయము చుట్టూ 108 ప్రదక్షణలు చేసి, మొక్కుబడులు తీర్చుకుని, శ్రీ స్వామి వారికి అత్యంత ప్రీతీకరమైన తమలపాకులు (నాగవల్లీ దళములు)తో అష్టోత్తరం పూజలను, అన్నప్రాసనలు, వాహనం పూజలను ఆలయ అర్చకులచే నిర్వహించుకునినారు. ఈ రోజు శ్రీ స్వామి వారి దర్శనార్ధం ఈ రోజు మద్యాహ్నం/సాయంత్రం గం.3-00 వరకూ విచ్చేసిన సుమారు 2273 భక్తులకు శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన సత్రము నందు అన్నప్రసాద వితరణ జరుపబడినది. ఈ రోజు మద్యాహ్నం/సాయంత్రం గం.5-00 వరకూ శ్రీ స్వామి వారి దేవస్థానమునకు వివిధ సేవల రూపేణా రూ.2,41,412/-లు ఆదాయము వచ్చినది. శ్రీ స్వామి వారి దర్శనార్ధమై విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యములూ కలుగకుండా తగిన ఏర్పాట్లు గావించినట్లు ఆలయ సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారిణి =.ఎ. చందన తెల్పినారు.



# ప్రభుత్వ ప్రభుత్వం రంగ సంస్థల కాంట్రాక్టర్ల జీఎస్టి వస్తువులపై వీడియో కాన్ఫరెన్స్





ఏలూరు, మే, 5 :( నేషనలిస్ట్ వాయిస్ )

జిల్లాలో జీఎస్టీ వసూళ్లకు గాను వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు, తదితరుల వివరాలు వెంటనే వాణిజ్య శాఖ అధికారులకు అందించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జిల్లా అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల కాంట్రాక్టర్ల నుండి జిఎస్టి వసూళ్లపై వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనర్ నాగార్జునరావు తో కలిసి జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో మంగళవారం కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ శాఖల ద్వారా నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు, తదితరుల నుండి జిఎస్జి వసూళ్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా జిల్లాలో 226 కోట్ల రూపాయల విలువైన రహదారి, భవనాల నిర్మాణం, తదితర పనులు చేపట్టారని, అదేవిధంగా రహదారులు, భవనాలు శాఖ, ఇరిగేషన్, గృహనిర్మాణం తదితర శాఖల ద్వారా కోట్లాది రూపాయలతో రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. ఇరిగేషన్ శాఖ ద్వారా పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు, ఇతర ఇరిగేషన్ పనులు చేపట్టే సదరు కాంట్రాక్టర్లకు కోట్లాది రూపాయలు అందిస్తున్నామని, సదరు చెల్లింపులకు సంబంధించి జిఎస్టి పన్నుల వసూలు చేసేందుకు సంబంధిత పనుల నిధుల చెల్లింపుల వివరాలను వాణిజ్యపన్నుల శాఖల అధికారులకు వెంటనే సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిలాల్లో సంక్షేమ వసతి గృహాలకు మరమ్మత్తు పనులు, వసతిగృహాలకు వివిధ సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లు, అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్ల నుండి టీడీఎస్ వసూలు చేసి సంబంధించి వివరాలను వాణిజ్య పన్నుల శాఖాధికారులకు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అధికారులు కాంట్రాక్టర్లు చేపట్టిన పనులకు సంబంధించి కేటాయించిన నిధులు, చెల్లించిన బిల్లుల మొత్తాలను పరిశీలించి నిబంధనల మేరకు జీఎస్టీ వసూలు చేయాలనీ వాణిజ్యపన్నుల శాఖల అధికారులను కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు.



జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ, వాణిజ్యపన్నుల శాఖ జాయింట్ కమీషనర్ నాగార్జునరావు, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూ.ఎస్., ఆర్ అండ్ బి, , ఎస్ఈ లు, ఎంపిడిఓ లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అమెరికా వెళ్లిన వైయస్సార్ సిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్డీ రఘురాం నాయుడు

తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 5 (నేషనలిస్ట్ వాయిస్ )



తాడేపల్లిగూడెం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ వడ్డి రఘురామ్ నాయుడు అమెరికాలో ఉంటున్న తన కుమారుని వద్దకు వ్యక్తిగత పనుల నిమిత్తం మంగళవారం బయలుదేరి వెళ్లారు. అమెరికా నుంచి తిరిగి ఆయన ఈ నెల 20న తాడేపల్లిగూడెం రానున్నారు. అప్పటి వరకు నాయకులకు, కార్యకర్తలకు వడ్డీ రఘురాం నాయుడు అందుబాటులో ఉండరని ఆయన పార్టీ కార్యాలయం ఒక ప్రకటన ద్వారా తెలియజేసింది. పట్టణంలోనిస్థానిక పార్టీ ఆఫీసులో కార్యాలయ సిబ్బంది, ఇతర నాయకులు మాత్రం అందుబాటులోనే ఉంటారని వివరించారు.

# బాధితుల చెంతకే మొబైల్స్ పోలీసుల వినూత్న చొరవ

## - జంగారెడ్డిగూడెంలో 24 మొబైల్ ఫోన్ల పంపిణీ..

## - రికవరీ టీమ్‌కు అధికారుల ప్రశంసలు





జంగారెడ్డిగూడెం, మే 05 (నేషనలిస్ట్ వాయిస్ )

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను వెతికి పట్టుకోవడమే కాకుండా, స్వయంగా బాధితుల ఇళ్లకు వెళ్లి వాటిని అందజేసి ఏలూరు జిల్లా పోలీసులు తమ ప్రత్యేకతను చాటుకున్నారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్, జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మిత ఐపీఎస్ అదేశాల మేరకు గత నెల రోజుల్లో రికవరీ చేసిన ఫోన్లను మంగళవారం బాధితులకు అందజేశారు.

**వివరాల్లోకి వెళ్తే..**

జంగారెడ్డిగూడెం ఇన్స్పెక్టర్ ఎం.వి. సుభాశ్, ఎస్ఐ వీర ప్రసాద్ ఆధ్వర్యంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గత నెల రోజుల్లో సుమారు 4,75,000 రూపాయల విలువైన 24 మొబైల్ ఫోన్లను పోలీసులు రికవరీ చేశారు. సాధారణంగా రికవరీ చేసిన ఫోన్లను స్టేషన్లకు పిలిచి అందజేస్తుంటారు. అయితే, ఇక్కడ పోలీసులు ఒక అడుగు ముందుకు వేసి, బాధితుల ఇళ్లకు నేరుగా వెళ్లి వారి మొబైల్ ఫోన్లను అప్పగించడం విశేషం. దీంతో బాధితులు పోలీసుల సేవ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**రికవరీ టీమ్‌కు అభినందనలు**

జిల్లాలోనే అత్యధిక సంఖ్యలో మొబైల్ ఫోన్లను రికవరీ చేయడంలో జంగారెడ్డిగూడెం పోలీసులు ముందంజలో ఉన్నారు. ఈ క్రమంలో సమర్థవంతంగా పనిచేసిన: ఎన్. వీర ప్రసాద్ (ఎస్ఐ, జంగారెడ్డిగూడెం), కొప్పుల సుబ్రహ్మణ్యం (కానిస్టేబుల్) వీరిద్దరిని ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఫోన్లు పోగొట్టుకున్న వారు వెంటనే 'సి-విజిల్' లేదా సంబంధిత పోలీస్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని, అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా అధికారులు

# భార్యను చంపడమెలా?

## - ఇంటర్నెట్‌లో శోధించిన భర్త

## - పద్మజ హత్య కేసును ఛేదించిన పోలీసులు

కడప,మే5 (నేషనలిస్ట్ వాయిస్ )

ఇటీవల సంచలనం రేపిన ప్రొద్దుటూరులో పద్మజ మృతి కేసును పోలీసులు ఛేదించారు. భర్త కిరణ్‌కుమార్ ఆమెను హత్య చేసినట్లు నిర్ధరించారు. అతడిని అరెస్టు చేసి మీడియా ఎదుట హాజరుపరిచారు. వివరాలను పోలీసు అధికారులు మీడియాకు వెల్లడించారు. భార్యను హత్య చేసేందుకు కిరణ్ యూట్యూబ్‌లో శోధించినట్లు చెప్పారు. హైదరాబాద్ నుంచి ప్రొద్దుటూరుకు కొరియర్ ద్వారా విషం తెప్పించాడు. పాలకోవలో విషం కలిపి భార్యకు ఇచ్చాడు. పాలకోవ తిన్న తర్వాత పద్మజ అపస్మారక స్థితిలోకి వెళ్లింది. అనంతరం ఆమె చనిపోయిందో లేదోనని ముఖంపై దిండుతో నొక్కాడు. భార్య లావుగా ఉండటంతోపాటు, తనను నిత్యం అనుమానిస్తోందన్న కారణంతోనే హత్య చేశాడని పోలీసులు తెలిపారు. పెళ్ళైన నాటి నుంచి కలిసి మెలిసి ఉండాల్సిన భర్తే ఇలా కాలయముడయ్యాడు. భార్యను చంపడానికి ఒక ప్రొఫెషనల్ కిల్లర్ లాగా ఇంటర్నెట్‌లో సెర్చ్ చేసి, పథకం ప్రకారం హత్య చేసిన సంఘటన ఇది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏప్రిల్ 29వ తేదీన నిందితుడైన కిరణ్, తన భార్య పద్మను నిద్రిస్తున్న సమయంలో దిండుతో ముఖంపై అదిమి పట్టుకున్నాడు. ఊపిరాడకుండా చేసి అత్యంత కిరాతకంగా ఆమెను హతమార్చాడు. ఈ హత్య యాదృచ్ఛికంగా జరిగింది కాదని.. కిరణ్ గత కొంతకాలంగా ఇంటర్నెట్‌లో 'భార్యను ఎలా చంపాలి?', 'ఎలాంటి ఆధారాలు దొరకకుండా హత్య చేయడం ఎలా?' అని గూగుల్‌లో సెర్చ్ చేశాడని పోలీసులు తెలిపారు. కేవలం దిండుతో చంపడమే కాకుండా, భార్యకు విషం ఇచ్చి చంపడానికి కూడా నిందితుడు ప్రయత్నించాడు. ఇందుకోసం ఆన్‌లైన్ ద్వారా ఏకంగా రూ. 80,000 ఖర్చు చేసి విషాన్ని ఆర్డర్ చేయడం గమనార్హం. పద్మ మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ ఆమె తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు కిరణ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా విస్తుపోయే వాస్తవాలు బయటపడ్డాయి. అతని సెల్‌ఫోన్, ఇంటర్నెట్ హిస్టరీని పరిశీలించగా, హత్యకు సంబంధించిన కుట్ర అంతా బట్టబయలైంది. నేరస్థులు ఎంత తెలివిగా ఎ÷-లాన్ చేసినా, సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా పోలీసులు వారిని పట్టుకోగలరని ఈ కేసు మరోసారి నిరూపించింది. కేవలం గూగుల్ సెర్చ్ చేసిన ఆధారాలతోనే నిందితుడి పక్కా ఎ÷-లాన్‌ను పోలీసులు బహిర్గతం చేశారు. పద్మ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, కిరణ్‌ను కఠినంగా శిక్షిస్తామని తెలిపారు.

# భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యం

## - జలధార - జల హారతి కార్యక్రమంపై మంత్రి

నంద్యాల,మే5 (నేషనలిస్ట్ వాయిస్ )

రాష్ట్రంలో భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు సూచనల మేరకు జలధార - జల హారతి కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని పనిచేస్తోందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. హనుమంత గుండం చెరువు నుంచి దాదాపు 23 కిలోమీటర్లు కాలువ పొడవున ఉన్న 5 చెరువుల్లో, వాగులు, వంకల్లో మట్టి పూడికతీత పనులను సొంత నిధులతో చేపట్టామని అన్నారు. 3 మీటర్లలోపు భూగర్భ జలాలు వచ్చేలా కృషి చేస్తున్నామని మంత్రి చెప్పారు. భూగర్భ జలాలు పెరిగితే రైతులంతా తమ బోర్ల ద్వారా పంటలను సాగు చేసుకునే వీలుంటుందని బీసీ జనార్దన్ వెల్లడించారు. 23 కిలోమీటర్ల కాల్వ పొడవున జంగిల్ క్లియరెన్స్ పనులతో పాటు ఐదు చెరువుల్లో మట్టి పూడికతీత పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. చెరువులు, కాలువల్లో పూడికతీత కార్యక్రమంలో భాగంగా మట్టిని.. అవసరమైన రైతులు తీసుకువెళ్లే విధంగా వెసులుబాటు కల్పించనున్నట్లు చెప్పారు. మట్టిని తీసుకెళ్లే రైతులను ఇబ్బంది పెట్టకుండా అధికారులకు ఆదేశాలు ఇస్తామన్నారు. కూటమి ప్రభుత్వం జలహారతి - జలధార కార్యక్రమాన్ని ఒక యజ్ఞం మాదిరిగా చేస్తోందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.




# పాండ్యా భవితవ్యంపై చర్చ..!?



ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్ జట్టుకు 2024లో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టినప్పుడు హార్దిక్ పాండ్యాకు ముందున్న సవాళ్లు ఏంటో అతనికి బాగా తెలుసు. అంతకుముందు గుజరాత్ టైటాన్స్‌ను 2022లో విజేతగా, 2023లో రన్నరప్‌గా నిలిపి తన నాయకత్వ పటిమను నిరూపించుకున్నాడు. కానీ, ముంబైకి తిరిగి వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. 2024 సీజన్‌లో ముంబై పట్టికలో అట్టడుగు స్థానంలో నిలవగా, 2025లో నాలుగో స్థానానికి చేరుకుని కాస్త మెరుగుపడింది. అయితే, ప్రస్తుత 2026 సీజన్ ముంబైని మరింత సంక్షోభంలోకి నెట్టింది. ఇప్పటివరకు ఆడిన 10 మ్యాచ్‌ల్లో కేవలం 3 విజయాలు మాత్రమే సాధించి, ప్లేఆఫ్స్ రేసు నుంచి దాదాపు నిష్క్రమించే స్థితికి చేరుకుంది. 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' నివేదిక ప్రకారం, ముంబై ఇండియన్స్ యాజమాన్యం ఇప్పటికీ హార్దిక్ పాండ్యాకే మద్దతుగా నిలుస్తోంది. జట్టు వైఫల్యానికి అతని నాయకత్వమే కారణమని వారు భావించడం లేదు. దానికి బదులుగా, ఐపీఎల్‌లో మారుతున్న ఆట తీరుకు జట్టు త్వరగా అలవాటు పడలేకపోవడమే ప్రధాన కారణమని వారు విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా పవర్ ప్లేలో ఓపెనర్ల నుంచి లభించాల్సిన మెరుపు ఆరంభాలు, డెత్ ఓవర్లలో బౌలర్ల ప్రభావం తగ్గడం వంటి అంశాలే జట్టును దెబ్బతీశాయని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. మరోవైపు, మాజీ క్రికెటర్ సైమన్ డౌల్ రాబోయే మెగా వేలం గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. "వచ్చే ఏడాది మీ కెప్టెన్ ఎవరు? అనేది ముంబై ఆలోచించుకోవాలి. ఒకవేళ హార్దిక్ పాండ్యా కెప్టెన్‌గా కొనసాగకపోతే, అతన్ని వేలంలోకి వదిలేయడమే మంచిది. ఎందుకంటే, గత మూడు ఏళ్లుగా తను, తన జట్టు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. అటువంటి వాతావరణంలో, కెప్టెన్సీ పోయిన తర్వాత అతను ఎలా ఆడతాడో చెప్పడం కష్టం" అని డౌల్ పేర్కొన్నాడు. కెప్టెన్సీ భారం తగ్గితే హార్దిక్ తన పాత ఫామ్‌ను తిరిగి సాధించగలరా? అన్న ప్రశ్నకు డౌల్ స్పందిస్తూ.. "అది అతనికి స్వేచ్ఛను ఇవ్వవచ్చు లేదా నేను విఫలమయ్యాను అనే భావనను కలిగించవచ్చు. హార్దిక్ ఫిట్‌గా ఉంటే ప్రపంచంలోనే అత్యుత్తమ ఆల్ రౌండర్లలో ఒకడు. అతను కెప్టెన్ కాకపోయినా, తన ఆటపై పూర్తి దృష్టి పెట్టి మళ్ళీ 'గ్రేట్ హార్దిక్'గా నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉన్నాడా లేదా అన్నదే ఇక్కడ అసలు ప్రశ్న" అని విశ్లేషించారు. ప్రస్తుతానికి ముంబై మేనేజ్‌మెంట్ హార్దిక్‌కు అండగా ఉన్నప్పటికీ, సీజన్ ముగిశాక మెగా వేలం నేపథ్యంలో ఎలాంటి కఠిన నిర్ణయాలు తీసుకుంటారో వేచి చూడాలి.

# ఢిల్లీ మ్యాచ్‌కు ఎంఎస్ ధోనీ దూరం!



ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులకు ఒక బ్యాడ్ న్యూస్. టీమ్ స్టార్ ప్లేయర్, మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ ఇంకా పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్ సాధించలేదు. మంగళవారం ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరగబోయే మ్యాచ్‌కు అతను అందుబాటులో ఉండటం లేదు. ఈ విషయాన్ని సిఎస్‌కే బౌలింగ్ కన్సల్టెంట్ ఎరిక్ సైమన్స్ ప్రీ-మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అధికారికంగా వెల్లడించాడు. ధోనీ కాఫ్ ఇంజూరీ నుంచి కోలుకుంటున్నాడని, అయితే ప్రస్తుతానికి అతను టీమ్‌తో కలిసి ఢిల్లీకి ప్రయాణించలేదని సైమన్స్ క్లారిటీ ఇచ్చాడు. ధోనీ ఎప్పుడు ఆడతాడు అనే విషయంపై అడిగిన ప్రశ్నకు సైమన్స్ ఇంట్రెస్టింగ్ ఆన్సర్ ఇచ్చాడు. ధోనీ అప్‌డేట్ ఇవ్వడం తన స్థాయికి మించిన విషయమని, అతను ప్రస్తుతం తమతో లేడు కానీ క్రమంగా కోలుకుంటున్నాడని తెలిపాడు. ఎప్పుడు సిద్ధంగా ఉండాలో అతనికి బాగా తెలుసని, సిద్ధంగా ఉన్నప్పుడు ఖచ్చితంగా బరిలోకి దిగుతాడని సైమన్స్ పేర్కొన్నాడు. ధోనీ ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. గతేడాది మే 25న గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్ తర్వాత అతను మళ్ళీ ఐపీఎల్ గ్రౌండ్ లో కనిపించలేదు. ధోనీ రాక కోసం కోట్లాది మంది ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. అతను గ్రౌండ్ లోకి అడుగుపెడితే ఆ జోష్ వేరే లెవల్ లో ఉంటుంది. ఢిల్లీతో జరిగే ఈ మ్యాచ్ సిఎస్‌కే కి చాలా కీలకం కానుంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఐదుసార్లు ఛాంపియన్ అయిన సిఎస్‌కే ఆరో స్థానంలో ఉంది. ఆడిన తొమ్మిది మ్యాచుల్లో కేవలం నాలుగు విజయాలు మాత్రమే అందుకుంది. ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే మిగిలిన మ్యాచుల్లో కనీసం నాలుగు విజయాలు సాధించాల్సి ఉంటుంది. ఇలాంటి టఫ్ సిట్యువేషన్ లో ధోనీ లేకపోవడం జట్టుకు ఒక లోటు అని చెప్పాలి. అయితే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మళ్ళీ ఫామ్‌లోకి రావడం టీమ్ కు పెద్ద రిలీఫ్ ఇచ్చింది. గత రెండు మ్యాచుల్లో అతను 74, 67 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును ముందుండి నడిపిస్తున్నాడు.కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ బ్యాటింగ్ స్టైల్ పై ఎరిక్ సైమన్స్ ప్రశంసల వర్షం కురిపించాడు. బ్యాటింగ్ మధ్య లో తాను చాలా ఏకాంతగా, తపస్సు చేసినట్లు ఆడతాడని, చాలా ప్రశాంతంగా కనిపిస్తూనే వికెట్లు కష్టంగా ఉన్నప్పుడు పోరాడుతాడని పేర్కొన్నాడు. మంచి వికెట్ల మీదే కాకుండా కష్టమైన పిచ్ లపై పరుగులు చేయడమే ఒక క్వాలిటీ బ్యాటర్ లక్షణమని, అతను కేవలం 22 బంతుల్లో 50 పరుగులు చేసినా సరే ఎవరూ నోటీస్ చేయలేనంత క్లీన్ గా అతని ఆట ఉంటుందని పేర్కొన్నాడు.. నాయకుడిగా అతనిపై తమకు ఎప్పుడూ నమ్మకం ఉందని, ఇప్పుడు రన్స్ కూడా రావడం చాలా సంతోషమని సైమన్స్ వివరించాడు. జట్టులో సంజు శాంసన్, ఉర్విల్ పటేల్, కార్తీక్ శర్మ వంటి వారు మంచి ఫామ్ లో ఉన్నప్పటికీ.. శివమ్ దూబే, డెవాల్డ్ బ్రెవిస్ ఇంకా ఆశించిన స్థాయిలో రాణించట్లేదు. దూబే ఎనిమిది ఇన్నింగ్స్‌ల్లో 150 రన్స్ చేసి కాస్త తడబడుతున్నాడు. అలాగే సైడ్ స్ట్రెయిన్ కారణంగా కొన్ని మ్యాచులకు దూరమైన బ్రెవిస్, ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచుల్లో కేవలం 64 పరుగులే చేశాడు. వీరిద్దరి గురించి సైమన్స్ మాట్లాడుతూ.. వాళ్లకు ఎటువంటి సమస్య లేదని, ఈ టోర్నీలో టాప్ ప్లేయర్లు కొన్నిసార్లు ఇబ్బంది



# కోలుకుంటున్న నితీష్ కుమార్ రెడ్డి



ఐపీఎల్ 2026 సీజన్‌లో అద్భుత ఫామ్‌లో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఊరటనిచ్చే వచ్చింది. ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి గాయంపై జట్టు హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరీ కీలక అప్‌డేట్ ఇచ్చారు. గత మ్యాచ్‌లో అనారోగ్యం కారణంగా కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుతో ఆడని నితీష్, బుధవారం పంజాబ్ కింగ్స్‌తో జరగనున్న మ్యాచ్‌కు అందుబాటులోకి వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని వెట్టోరీ వెల్లడించారు. "ఈ ఉదయం నేను నితీష్‌తో మాట్లాడాను, అతను ఇప్పుడు చాలా మెరుగ్గా ఉన్నాడు. ఈరోజు ప్రాక్టీస్ సెషన్‌లో కూడా పాల్గొంటాడు. రేపటి మ్యాచ్‌లో అతను ఆడతాడనే నమ్ముతున్నాం" అని కోచ్ మీడియాకు వెల్లడించారు. నితీష్ కుమార్ రెడ్డి గైర్హాజరీలో కేకేఆర్‌తో జరిగిన గత మ్యాచ్‌లో సన్‌రైజర్స్ భారీ ఓటమిని చవిచూసింది. నితీష్ స్థానంలో జట్టులోకి వచ్చిన స్మరణ్ రవిచంద్రన్ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. బ్యాటింగ్, బౌలింగ్‌లో సత్తా చాటుతున్న నితీష్ జట్టులో ఉండటం ఎంతో కీలకమని కోచ్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా గత అక్టోబర్‌లో తొడ గాయం, మెడ నొప్పితో బాధపడిన ఈ యువ ఆటగాడు, ఇప్పుడు కోలుకుని జట్టుకు బలాన్ని ఇస్తుండటం విశేషం. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో పంజాబ్ కింగ్స్ 13 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా.. సన్‌రైజర్స్ 12 పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతోంది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ ఇరు జట్లకు ప్లే-ఆఫ్ బెర్త్ ఖరారు చేసుకోవడానికి అత్యంత కీలకం. ప్యాట్ కమిన్స్ సారథ్యంలోని హైదరాబాద్ జట్టు, పంజాబ్‌ను ఓడించి మళ్లీ విజయాల బాట పట్టాలని పట్టుదలగా ఉంది. నితీష్ కుమార్ రెడ్డి తిరిగి రావడం ఆరెంజ్ ఆర్మీకి పెద్ద ప్లస్ పాయింట్ కానుంది.




# రూ.27 కోట్లకు రిషభ్ పంత్‌కు సంబంధం లేదు

లక్నో సూపర్ జెయింట్స్ హెడ్ కోచ్ జస్టిన్ లాంగర్ ఐపీఎల్ 2026 సీజన్‌లో పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్‌కు ఆ జట్టు హెడ్ కోచ్ జస్టిన్ లాంగర్ అండగా నిలిచాడు. అతని ప్రైజ్ ట్యాగ్‌తో ఆటను పోల్చడం సరికాదని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో రిషభ్ పంత్ 9 ఇన్నింగ్స్‌ల్లో 128.30 స్ట్రైక్‌రేట్‌తో 204 పరుగులు మాత్రమే చేశాడు. కెప్టెన్‌గానూ అతను రాణించలేకపోతున్నాడు. దాంతో లక్నో 9 మ్యాచ్‌ల్లో 7 పరాజయాలతో ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆల్‌టైమ్ రికార్డ్ ధర రూ.27 కోట్లతో లక్నోలోకి వచ్చిన రిషభ్ పంత్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించారు. కానీ ఐపీఎల్ 2025 సీజన్‌తో పాటు తాజా సీజన్‌లోనూ పంత్ తీవ్రంగా నిరాశపర్చాడు. అటు కెప్టెన్సీతో పాటు ఇటు బ్యాటర్‌గా విఫలమయ్యాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో పంత్ 14 మ్యాచ్‌ల్లో 260 పరుగులే చేశాడు. ఈ క్రమంలోనే రిషభ్ పంత్‌ను కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించాలని మాజీ క్రికెటర్లు డిమాండ్ చేస్తున్నారు. జస్టిన్ లాంగర్ మాత్రం రిషభ్ పంత్ తమ కెప్టెన్‌గా కొనసాగుతాడని స్పష్టం చేశాడు. కెప్టెన్సీ అనేది చాలా కఠినమైనదని, ఎంతో ఒత్తిడిని తట్టుకోవాల్సి ఉంటుందని లాంగర్ పేర్కొన్నాడు.

# బుమ్రా వరుస వైఫల్యాలు

2026 ఐపీఎల్? సీజన్ ముంబయి ఇండియన్స్? స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు పెద్దగా కలిసి రావడం లేదు. ముప్పావు వంతు సీజన్? ముగిసనా ఇప్పటిదాకా అతడి నుంచి ఆశించిన రేంజ్ పర్ఫార్మెన్స్ రాలేదు. ప్రపంచంలోనే టాప్ క్లాస్ బౌలరైన బుమ్రా ఇలా వరుసగా విఫలమవుతుండడంపై అభిమానులు కూడా ఆందోళన చెందుతున్నారు. అసలు అతడికి ఏమైందంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఫిట్?నెస్ పరంగా ఎలాంటి ఇబ్బంది లేకపోయినా ఇలా బౌలింగ్ చేయడంపై అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ దీనిపై స్పందించాడు. బుమ్రా ఈ సీజన్?లో విఫలమవుతుండానికి గల కారణాలు వెల్లడించాడు.బుమ్రా ప్రయత్నంలో ఎలాంటి లోపం లేదని గావస్కర్ అన్నాడు. అతడు ప్రతీ మ్యాచ్?లో ముందు వికెట్లు పడగొట్టడానికే కృషి చేస్తున్నాడని అన్నాడు. అయితే అతను మరీ ఎక్కువగా ప్రయత్నించడం వల్ల తన నేచురాలిటీని కోల్పోతున్నాడని గావస్కర్ అభిప్రాయపడ్డాడు. ఈ మేరకు తాజాగా ఐపీఎల్ ఓటీటీ పార్ట్?నర్? జియోస్టార్?లో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశాడు. "బుమ్రా తన అత్యుత్తమ ప్రదర్శననే ఇస్తున్నాడు. కానీ, అతడు మరీ ఎక్కువ అదనపు ప్రయోగాలు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. అతడు వికెట్లు తీసే అవకాశాలను సృష్టిస్తున్నాడు. కానీ అతడికి కలిసిరావట్లేదు. ముఖ్యంగా బుమ్రాలో బౌలింగ్ వేగం కూడా తగ్గింది. అతడు 'స్లో బాల్' కు స్పెషలిస్ట్. అయితే స్లో బంతులు సంధించనప్పుడు లెంగ్త్ కాస్త మరీ ముందుకు పడుతోంది. ఇదివరకు బుమ్రా లైన్ అండ్ లెంగ్త్ సరిగ్గా ఉండేది" "ఇప్పుడు బంతి లెగ్ స్టంప్ వైపునకు జరుగుతోంది. సాధారణంగా బుమ్రా నో బాల్ వేయడు. కానీ ఈ సీజన్‌లో అతను ఇప్పటికే దాదాపు ఏడు నో బాల్స్ వేశాడు. బుమ్రా చేస్తున్న ప్రయోగాలు అతని లయను దెబ్బతీస్తున్నాయి. దీంతో కీలక దశలో అతడు ప్రభావం చూపించలేకపోతున్నాడు. చిన్న విషయాలను కూడా మరీ సంక్లిష్టంగా మారుస్తున్నాడు. అదే అతడికి నష్టం కలిగిస్తోంది. అందుకే బుమ్రా మళ్లీ తన బేసిక్స్?కు తిరిగి వెళ్లాలి. కొత్త విషయాలను ప్రయత్నించడం అతని లయపై ప్రభావం చూపుతోంది. పైగా అదృష్టం కలిసిరావట్లేదు" అని గావస్కర్ అన్నాడు. బుమ్రాకు కొంత విశ్రాంతినివ్వాలని భారత మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ అన్నాడు. "బుమ్రా విషయంలో యాజమాన్యం ఆలోచించాలి. అతడు 100 శాతం శారీరకంగా ఫిట్?గా ఉన్నాడా? అని అతడితో కూర్చొని చర్చించాలి. ఒకవేళ ఫిట్?గా లేడని భావిస్తే 'ఒకట్రెండు మ్యాచ్?లు విశ్రాంతి తీసుకోవాలనుకుంటున్నారా?' అని అడగాలి కూడా. శారీరకంగా, మానసికంగా తనను తానుగా కమ్?బ్యాక్ ఇవ్వడానికి బుమ్రా కొంతకాలం ఆటకు దూరంగా ఉంటే ప్రయోజనం కలుగవచ్చు" అని సంజయ్ బంగర్ పేర్కొన్నాడు.



# ఐపీఎల్‌లో రోహిత్ శర్మ సరికొత్త చరిత్ర..!

భారత క్రికెట్ దిగ్గజం, ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఐపీఎల్ చరిత్రలో మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన ఉత్కంఠభరిత పోరులో రోహిత్ తన బ్యాటింగ్‌తో విరుచుకుపడటమే కాకుండా, అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా విరాట్ కోహ్లీని వెనక్కి నెట్టాడు. ప్రస్తుతం ఈ రికార్డు రేసు ఆసక్తికరంగా మారింది.సోమవారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్ రోహిత్ శర్మకు ఐపీఎల్ కెరీర్‌లో 277వ మ్యాచ్. ఈ మ్యాచ్‌తో ఆయన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (276 మ్యాచ్‌లు) రికార్డును అధిగమించాడు. ప్రస్తుతం ఐపీఎల్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో చెన్నై సూపర్ కింగ్స్ దిగ్గజం ఎంఎస్ ధోనీ 278 మ్యాచ్‌లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ధోనీ రికార్డుకు రోహిత్ కేవలం ఒక్క అడుగు దూరంలోనే ఉండటం విశేషం.ముంబై ఇండియన్స్ తుది జట్టులోకి తిరిగి వచ్చిన రోహిత్ శర్మ, తన పునరాగమనాన్ని ఘనంగా చాటుకున్నాడు. కేవలం 44 బంతుల్లోనే 84 పరుగులు సాధించి ప్రత్యర్థి బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. ఇందులో 7 కళ్లు చెదిరే సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి. 190.91 స్ట్రైక్ రేట్‌తో రోహిత్ ఆడిన ఈ ఇన్నింగ్స్ వంఖడే ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. తన ట్రేడ్‌మార్క్ పుల్ షాట్లు, రిస్ట్ ఫ్లిక్స్‌తో స్టేడియంను హోరెత్తించాడు.ప్రస్తుతం ఎంఎస్ ధోనీ 278 మ్యాచ్‌లతో మొదటి స్థానంలో ఉన్నప్పటికీ, ఆయన ఈ సీజన్‌లో పిక్క కండరాల గాయం కారణంగా ఇంకా బరిలోకి దిగలేదు. ఇదే తరుణంలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు వరుసగా మ్యాచ్‌లు ఆడుతుండటంతో, త్వరలోనే ధోనీని వెనక్కి నెట్టి వీరిద్దరూ అగ్రస్థానానికి చేరుకునే అవకాశం ఉంది. 39 ఏళ్ల వయసులోనూ రోహిత్ చూపుతున్న ఫిట్‌నెస్, ఫామ్ చూస్తుంటే, ఆయన మరిన్ని రికార్డులను తిరగరాయడం ఖాయంగా కనిపిస్తోంది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ భారీ స్కోరు సాధించింది. వెస్టిండీస్ స్టార్ నికోలస్ పూరన్ కేవలం 21 బంతుల్లో 63 పరుగులు చేసి ఇన్నింగ్స్‌కు ఊపునిచ్చాడు.






# సుకుమార్‌తో రామ్‌చరణ్ తదుపరి చిత్రం

## జూలైలో పట్టాలకెక్కే అవకాశం

కథానాయకుడు రామ్‌చరణ్ 'పెద్ది' సినిమాని ఇప్పటికే పూర్తి చేశారు. ఇది జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో ఇప్పుడు అందరి చూపు ఆయన తదుపరి చిత్రంపై పడింది. 'ఆర్‌సీ17' వర్కింగ్ టైటిల్‌తో సెట్స్‌పైకి వెళ్లనున్న ఆ సినిమాకి సుకుమార్ దర్శకత్వం వహించనున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ చిత్ర స్క్రిప్ట్ పనులు ఓ కొలిక్కి వచ్చాయని.. సుకుమార్ దీనికి తుది మెరుగులు దిద్దడంలో తలమునకలై ఉన్నారని తెలిసింది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ సినిమా చిత్రీకరణకు సంబంధించి ఓ ఆసక్తికర కబురు బయటకొచ్చింది. ఈ కొత్త చిత్రాన్ని జులైలో పట్టాలెక్కిం చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మైత్రీకి చెందిన నిర్మాతల్లో ఒకరైన చెర్రీ వెల్లడించారు. 'రంగస్థలం' విజయం తర్వాత చరణ్ – సుక్కు కలయికలో రానున్న రెండో చిత్రం కావడంతో ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి. దీనికి తగ్గట్లుగానే ఈసారి సుకుమార్ తనదైన శైలిలో మరో శక్తిమంతమైన మాస్ యాక్షన్ కథను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.




# విశ్వంభర బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ హరిగౌరవకు అప్పగించిన చిత్రబృందం

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న తాజా సోషియో–ఫాంటసీ చిత్రం విశ్వంభరపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సంక్రాంతికి 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న చిరంజీవి, ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. 'బింబిసార'తో సక్సెస్ అందుకున్న దర్శకుడు మల్లిడి వశిష్ఠ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తోంది. పురాణాల నేపథ్యంలో 14 లోకాల కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం విజువల్ వండర్‌గా నిలవనుందని చిత్రబృందం చెబుతోంది. లోకాలను కాపాడే రక్షకుడిగా చిరంజీవి వింటేజ్ లుక్‌లో కనిపించనున్నారని సమాచారం. ఈ సినిమాలో చిరంజీవికి జోడీగా త్రిష కృష్ణన్ నటిస్తోంది. దాదాపు దశాబ్దం తర్వాత ఈ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటం విశేషం. అలాగే ఆషికా రంగనాథ్, కునాల్ కపూర్ వంటి నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. జూలై 10న ఈ చిత్రం విడుదలయ్యే అవకాశముందని టాక్ వినిపిస్తోంది. ఇదిలా ఉంటే, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా మ్యూజిక్ డిపార్ట్‌మెంట్‌లో ఆసక్తికర మార్పు చోటుచేసుకుంది. ఇప్పటికే ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న విషయం తెలిసిందే. అయితే తాజా సమాచారం ప్రకారం, నేపథ్య సంగీతం బాధ్యతలను యువ సంగీత దర్శకుడు హరి గౌరకు అప్పగించినట్లు తెలుస్తోంది. పాటల కంపోజిషన్‌ను కీరవాణి చూసుకుంటుండగా, భారీ యాక్షన్ సన్నివేశాలు, ఫాంటసీ ఎలిమెంట్స్‌కు పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించే బాధ్యతను హరి గౌర తీసుకున్నారని సమాచారం. ఇప్పటికే ఆయన తన పనిని ప్రారంభించారని సినీ వర్గాలు చెబుతున్నాయి. హరి గౌర గతంలో చేసిన ప్రాజెక్టులు ఆయన ప్రతిభను నిరూపించాయి. ముఖ్యంగా హనుమాన్ చిత్రానికి అందించిన సంగీతం మంచి ప్రశంసలు అందుకుంది. అలాగే 'మిరాయ్' వంటి సినిమాలకు ఇచ్చిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది. మెలోడీస్‌తో పాటు గూస్‌బమ్స్ తెప్పించే బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ఇవ్వడంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో 'విశ్వంభర'లో హరి గౌర ఎంట్రీ సినిమాకు మరో ప్లస్ పాయింట్‌గా మారనుందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. భారీ విజువల్స్‌తో వస్తున్న ఈ చిత్రానికి ఆయన ఇచ్చే నేపథ్య సంగీతం ఏ స్థాయిలో ఉంటుందో చూడాలని మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




# విజయ్ విజయంతో మారిన సీన్

## జననాయగన్ విడుదలకు క్లీయర్ కానున్న లైన్

తమిళ స్టార్ హీరో జోసెఫ్ విజయ్ సినీ ప్రయాణంలో అత్యంత కీలకంగా నిలిచిన చిత్రం 'జన నాయగన్' ఇప్పుడు ఇండియన్ సినిమా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాను తన ఆఖరి చిత్రంగా ప్రకటించిన విజయ్, ఇకపై పూర్తిస్థాయిలో రాజకీయాలపై దృష్టి పెట్టనున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్‌కు ప్రత్యేకమైన ప్రాధాన్యం ఏర్పడింది. ప్రతిభావంతుడైన దర్శకుడు హెచ్ వినోద్ తెరకెక్కించిన ఈ చిత్రం అసలు ఎన్నికలకు ముందు విడుదల కావాల్సి ఉంది. అయితే పలు కారణాల వల్ల సినిమా విడుదల వాయిదా పడింది. నిర్మాణంలో ఆలస్యం, రాజకీయ పరిస్థితులు, అలాగే అనుకోని అడ్డంకులు 'జన నాయగన్' ప్రయాణాన్ని కష్టతరం చేశాయి. ఇంతేకాకుండా, ఈ చిత్రానికి సంబంధించిన ఓటిటి డీల్ కూడా మధ్యలో నిలిచిపోయినట్లు ప్రచారం జరిగింది. అదే సమయంలో సినిమాపై ఉన్న హైప్ కూడా కొంత వరకు తగ్గిందనే అభిప్రాయాలు వినిపించాయి. ఈ పరిణామాలన్నీ కలిసి సినిమా ప్రభావం తగ్గిపోయిందనే సందేహాలు వ్యక్తమయ్యాయి. అయితే తాజా రాజకీయ పరిణామాలు 'జన నాయగన్'కు పూర్తిగా కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి. తమిళనాడులో జరిగిన ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని పార్టీ ఘనవిజయం సాధించడంతో ఆయన అభిమానుల్లో అపారమైన ఉత్సాహం కనిపిస్తోంది. ఒక హీరోగా మాత్రమే కాకుండా, నాయకుడిగా కూడా విజయ్‌పై ఉన్న విశ్వాసం ఇప్పుడు మరింత బలపడింది. ఇప్పటికే గతంలో 'గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం' వంటి భారీ ప్రాజెక్ట్‌తో విజయ్ తన బాక్సాఫీస్ స్టామినాను నిరూపించారు. భారీ బడ్జెట్, భారీ అంచనాల మధ్య వచ్చిన ఆ సినిమా కూడా అనుమానాలను చెరిపేసి మంచి వసూళ్లు సాధించింది. ఇప్పుడు అదే స్థాయిలో, అంతకంటే ఎక్కువగా 'జన నాయగన్'పై అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా, ఒక నటుడు ముఖ్యమంత్రిగా మారిన తర్వాత విడుదలవుతున్న అతని ఆఖరి సినిమా కావడం ఈ చిత్రానికి అదనపు క్రేజ్ తీసుకొచ్చింది. అభిమానులు ఈ సినిమాను కేవలం సినిమాగా కాకుండా, ఒక భావోద్వేగంగా చూస్తున్నారు. తమ హీరో రాజకీయాల్లో విజయం సాధించిన ఆనందంలో, ఈ సినిమాకు అపారమైన ఓపెనింగ్స్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. బాక్సాఫీస్ ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, 'జన నాయగన్' ఓపెనింగ్స్ కోలీవుడ్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా రికార్డులు బద్దలు కొట్టే అవకాశముంది. మొదటి రోజు వసూళ్లు ఊహించలేనంత స్థాయిలో ఉండొచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. ఒకవేళ సినిమాకు పాజిటివ్ టాక్ వస్తే, వసూళ్లు ఎక్కడ ఆగుతాయో అంచనా వేయడం కూడా కష్టమవుతుంది.

# ఓటిటిలోకి వచ్చేసిన పాపం ప్రతాప్

టాలీవుడ్ యంగ్ టాలెంటెడ్ నటుడు తిరువీర్ హీరోగా నటించిన లేటెస్ట్ విలేజ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'పాపం ప్రతాప్' ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఏప్రిల్ 17న థియేటర్లలో విడుదలై మంచి విజయాన్ని అందుకున్న ఈ చిత్రం సుమారు మూడు వారాల తర్వాత డిజిటల్ స్ట్రీమింగ్‌కు వస్తోంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'ఈటీవీ విన్' ఈ సినిమా డిజిటల్ హక్కులను సొంతం చేసుకోగా మే 7 నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఎస్పీ దుర్గా నరేష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో తిరువీర్ సరసన పాయల్ రాధాకృష్ణ హీరోయిన్‌గా నటించగా, అజయ్ ఘోష్ కీలక పాత్రలో మెరిశారు. తండ్రి ఇష్టానికి వ్యతిరేకంగా ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకున్న ప్రతాప్ అనే యువకుడికి, పెళ్లయిన మూడు రోజులకే తన భార్య దూరమవ్వడం.. ఆమె తనపై ఒక వింత ఆరోపణ చేయడం అనే ఆసక్తికరమైన పాయింట్‌తో ఈ సినిమా సాగుతుంది. గ్రామీణ నేపథ్యంలో సాగే సహజసిద్ధమైన కామెడీ మరియు భావోద్వేగాల కలయికతో రూపొందిన ఈ చిత్రం డిజిటల్ వేదికగా రాబోతుండడంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




## ఫౌజీ షూటింగ్ యూనిట్ కారుకు ప్రమాదం

### ప్రమాదంలో ఒకరు మృతి...పలువురికి గాయాలు

ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'ఫౌజీ' మూవీ షూటింగ్ కి వెళుతున్న వాహనానికి ప్రమాదం జరగడంతో విషాదం చోటు చేసుకుంది. సినిమా షూటింగ్‌లో భాగంగా ప్రొడక్షన్ యూనిట్ సభ్యులు ప్రయాణిస్తున్న వాహనం ప్రమాదానికి గురవడంతో ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం హైదరాబాద్ సమీపంలోని అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతంలో జరిగినట్లు సమాచారం. యూనిట్ సభ్యులు షూటింగ్ కోసం బయలుదేరగా, ఆ కారు అదుపు తప్పి ప్రమాదానికి గురైనట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారి ఆరోగ్య పరిస్థితిపై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంతో 'ఫౌజీ' చిత్ర యూనిట్‌లో తీవ్ర ఆందోళన నెలకొంది. చిత్రబృందం సభ్యులు గాయపడిన వారి ఆరోగ్యంపై ఆరా తీస్తూ, అవసరమైన సహాయం అందించేందుకు ముందుకొస్తున్నారు. ప్రమాదంలో ఒకరి మృతి చెందడం సినిమా యూనిట్‌ను దిగ్భ్రాంతికి గురి చేసింది. ఇక ఈ చిత్రాన్ని 'సీతారామం'తో గుర్తింపు పొందిన దర్శకుడు హను రాఘవపూడి రూపొందిస్తున్నారు. ప్రేమ, దేశభక్తి, యాక్షన్ మేళవింపుతో రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే భారీ అంచనాలను సొంతం చేసుకుంది.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656